




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం | 3 సెప్టెంబరు 2025 | పేజీలు 8





# ఎంపి ల్యాడ్స్ ద్వారా పనులను పూర్తి చేయాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**

ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో పంచాయ తీరాజ్, నీటిపారుదల శాఖ, కె డబ్ల్యూ డి కెనాల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరే షన్, రూరల్ వాటర్ సప్లై, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్



ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయకపోవ టకు గల కారణాలపై ఆయన సంబంధిత అధికా రులను ఆరా తీశారు. పనులు మంజూరైన తర్వాత 45 రోజుల్లో పనులు మొదలుపెట్టి సంవత్సరంలోపు పూర్తి చేయాలన్నారు. కొన్ని శాఖలలో పనులు మంజూరై ఇప్పటివరకు ప్రారంభించని వాటి పై ఆయన అధికారులను ఆరా తీశారు. 2023 సంవత్సరం నుండి పనుల మంజూరు, నగదు బదలాయింపులు అన్ని ఆన్లైన్ ద్వారా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పనులు ప్రారంభం కానీ వాటిని రద్దు చేయుటకు ప్రతిపాదన పంపాలని ఆయన అన్నారు. ముఖ్య ప్రణాళికాధికారి షోలేం రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, పంచాయతీరాజ్ ఎస్సీ రాజన్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖల ఏఈలు, డి ఇ లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి బత్తాయి పండ్లతో పూజ

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలో ని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో బత్తాయి పంటలతో పూజా కార్యక్రమం మంగళవారం జరిగింది. అద్దంకి పట్టణా నికి చెందిన మేడిగం సుబ్బారెడ్డి ధనలక్ష్మి దంపతులు 1100 బత్తాయి పండ్లతో స్వామివారికి అర్చన చేశారు. గర్భా లయంలో స్వామి వారి మూల విరాట్కు మొక్కులు తీర్చుకు న్నారు. స్వామివారికి ప్రీతికరమైన మంగ ళవారం కావడంతో భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది ఏర్పాట్లు చూశారు.





## డిపోను సందర్శించిన డిపిటివో సామ్రాజ్యం

అద్దంకి, మేజర్‌న్యూస్:అద్దంకి ఆర్టీసీ డిపో జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం మంగళవారం సందర్శించారు.ఆర్టీసీ బస్టాండ్, డిపో గ్యారేజిని పరిశీలించారు. డిపో అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రయాణీకుల భద్రత, పరిసరాల పరిశుభ్రత ఆర్టీసీ ధ్యేయంగా అధికారులు పనిచేయా లన్నారు. బస్టాండ్ ఆవరణలో ప్రైవేటు వాహనాలు నిలిపేందుకు అవకాశం లేదన్నారు. రాకపోకల దారిలో కూరగాయల దుకాణాల నిర్వాహకులు రోడు పైకి నెట్టుదుబండ్లు ఏర్పాటు చేసి ఆక్రమణలకు పాల్పడుతున్న అంశాన్ని పరిశీలించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, బస్టాండ్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్యారేజిలో బస్సుల కండిషన్ సరిగ్గా ఉండేలా సిబ్బందికి సూచించారు . ఆమె వెంట డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు. డిప్యూటీ మేనేజర్ మహబూబీ, సిబ్బంది ఉన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన చందోలు ఎస్సై

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎరువుల దుకాణాలలో మంగళవారం చందోలు ఎస్సై శివకుమార్ నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చారు. యూరియా నిల్వ, ఈపాస్ యం త్రాల పనితీరు, దుకాణాల లైసెన్సులను, నిలువ సూచిక పట్టికను తనిఖీలు చేసి రైతులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మాత్రమే ఎరువులు విక్రయించాలని బ్లాక్ మార్కెట్ కి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని దుకాణ యజమానులను హెచ్చరిం చారు. ట్రైనీ ఎస్సై రాజ్యలక్ష్మి, చందోల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## పేదల పెన్నిధి దివంగత సీఎం వైఎస్సార్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ,104,108 వంటి పథకాలు అమలుచేసి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పాలిట పెన్నిధి అయ్యారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ డి.సీతారామిరెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కర్లపాలెం ఐలాండ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి వైఎస్ఆర్సిపి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు,పార్టీ నాయకులు అమీర్ బేగ్, ఆసిఫ్ అలీ, ఆట్ల నాగేశ్వరరెడ్డి, దబ్బుకూటి ఏడుకొండలు, దొంతిరెడ్డి శివారెడ్డి, సమ్మెట వెంకటేశ్వర్ రెడ్డి, సలగల ధర్మేంద్ర, మాసనం పెద్ద వెంకటేశ్వర్లు, జయభా రత్ రెడ్డి,తాతపూడి మనోహర్, రామరాజు , షంషేర్ తదితరులు ఉన్నారు.

## హిందూ ధర్మం శ్రేష్టమైనది: ప్రముఖ్ పొన్నపల్లి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల కమిటీ సమావేశం భట్టిప్రోలు మండలం లోని కోనేటిపురం గ్రామం నందలి హరిజనవాడ శ్రీ కోదండ రామాల యంలో మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు అధ్యక్షత న మంగళవారం జరిగింది.జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనదని,అలాంటి ధర్మాన్ని మండల కమిటీ సభ్యులు హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు,



13 వ తేదీ రెండవ శనివారం సత్సంగం,3, 17 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు.7తేదీలో భాద్రపద శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని అన్ని దేవాలయాల్లో సామూహిక హారతులు మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమం లో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,చింతల మురళీకృష్ణ,ముద్దా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి పూజలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం ఎంవిరాజుపాలెం లోని వినాయక చవితిని పురస్కరించుకొని గణనాథునికి జరుగుతున్న పూజలు 7 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సం దర్భంగా పూజారి పవన్ శర్మ ఆధ్వర్యంలో అన్నం శ్రీనివా సరెడ్డి నాగమ్మ దంపతులు గణపతి పూజ,అష్టోత్తర పూజలు నిర్వహించారు.భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత,పెద్దలు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ వరప్రసాద్‌రావుకు వీడ్కోలు సభ

సూర్య ప్రతినిధి బాపట్ల: విధి నిర్వహ ణలో కె వెంకటరమణ వరప్రసాదరావు బాధ్యతగా వ్యవహరించారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్ లోని భూ సేకరణ విభాగం పర్యవేక్షకు లుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వరప్రసాదరావు సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం వరప్రసాదరావు, ఆయన సతీమణి కృష్ణకుమారి లను కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగంలో 43 సంవత్సరాలు మంచి సేవలు అందించి, మంచి వ్యక్తిత్వంతో ప్రసాదరావు మంచి పేరు తెచ్చుకు న్నారని కలెక్టర్ చెప్పారు. ఉద్యోగంలో ఉద్యోగ విరమణ సహజమైనది, మానవతా విలువలతో బాధ్యతగా పనిచేయడం ముఖ్యం అన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలో మంచి సేవలందిం



చారన్నారు. కుటుంబానికి అధిక ప్రాధాన్యత నిచ్చారని వివరించారు. విశ్రాంత జీవితం ఆనం దంగా గడపాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగంలో వరప్రసాదరావు తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో సిఐ తనిఖీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎరువుల దుకాణాలలో మంగళవారం పట్టణ సీఐ రాంబాబు నేతృత్వం లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. యూరియా నిల్వ, ఈపాస్ యంత్రాల పనితీరు, దుకాణాల లైసెన్సులను, నిలువ సూచిక పట్టికను తనిఖీలు చేసి రైతులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మాత్రమే ఎరువులు విక్రయించాలని బ్లాక్ మార్కెట్ కి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులను హెచ్చరించారు. ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్.బీసీ వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థుల కు అవసరాలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు తక్షణమే పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇంఛార్జి అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. కర్లపాలెం మండల కేంద్రంలోని ఆ సంఘ కార్యా లయం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బీసీ వసతి గృహాలకు తక్షణమే శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని పోటీ పరీక్షలలో



ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్న ఫీజు సడలింపు నిబంధనలకు అనుగుణంగా బీసీ విద్యార్థులకు కూడా ఫీజు సడలింపు ఇవ్వాల న్నారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు యల్లావుల సురేష్, నాయకులు స్వర్ణ శ్రీనివాసరావు, పులిమి చంద్ర శేఖర్, భీమవరపు నాని పాల్గొన్నారు.

## మండల పరిధిలో వైఎస్సార్ వర్ధంతి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతిని మండల గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో మండల పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోగంటి లవకుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతిని జరిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకుడు వరికూటి గౌతమ్ హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు,దున్న మీరేష్ బాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మడి దానియేలు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా చదలవాడ గ్రామంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు ఆధ్వర్యంలో,జంపని,కుచ్చెళ్ళపాడు, తదితర గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతిని పార్టీ శ్రేణులు జరుపుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో తరక బాలశౌరి, తిరుపతమ్మ కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన రాజు, రాణిలను ఆశీర్వదించిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత





## లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 107 మందికి రూ 88 లక్షల 38 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం డిజే మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అనేక రకాలపై వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి బాట పడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, తెలుగు మహిళలు ఉన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పీ తనిఖీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్‌ల స్టేషన్ ప్రాంగణం, వివిధ రిజిస్టర్లు, కేసు డైరీలు, మలానా రికార్డులు, పెండింగ్ కేసులు, రికార్డుల సాధారణ నిర్వహణ వంటి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులు సత్వరమే దర్యాప్తు చేయాలన్నారు. కేసులకు సంభందించి డాక్యుమెంటేషన్ సక్రమంగా ఉండాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాదగా మెలగాలని తెలిపారు. కేసుల్లో పురోగతి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పంట నమోదు తప్పనిసరి: ఏఓ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట, పందిళ్ళపల్లి రైతు సేవా కేంద్రాల పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకోను రైతులకు అవసరమైన ఎరువులు గాని, అలాగే పరికరాలు రైతు సేవ కేంద్రంలో పొందే అవకాశం ఉందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హసనాబాద్, జమ్మిదోర్నాల గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



పెద్దదోర్నాల,మేజర్‌న్యూస్: మండలంలోని హసనాబాద్, జమ్మి దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ప్రత్తి పంటలలో పచ్చ దోమ, తెల్ల దోమ, గులాబీరంగు పురుగు నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ రవి కుమార్, విహెచ్ఎ శిరీష, రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం



కనిగిరి, మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ ఏఓఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ అన్నారు. కనిగిరి శాటిలైట్ ఎల్ఐసి ఏజెంట్ యూనియన్ ఏఓఐ సిఐటియుఅనుబంధ 4వ మహాసభలు మంగళవారం సిహెచ్ కొండయ్య అధ్యక్షతన కనిగిరి సిఐటియు కార్యాలయంలో జరిగాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెల్లూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బెజవాడ శివయ్య, సిహెచ్ నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్‌లో అనేక సంస్కరణ ప్రవేశపెట్టిందని వీటి మూలంగా కార్పొరేషన్ కు నష్టం వాటిల్లె ప్రమాదం ఉందన్నారు. ఏజెంట్లు ఇబ్బంది గురి చేసే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయం సాధించిందని తెలిపారు. ఈ మహాసభల్లో నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, అద్దంకి డివిజన్ నాయకులు కాలేషా బాషా, నర్రా వెంకటేశ్వర్‌రెడ్డి, హజరత్ రెడ్డి, రాజేశ్వరాచారి, మాల్యాద్రి, కనిగిరి ఎస్ఓ నాయకులు కే.అనూక్, పి.ప్రభాకర్, ఆర్.సుబ్బరాయుడు, ఎం.వెంకటేశ్వర్లు, వీర అంకయ్య, మహేష్, ఎం.మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వీరిశెట్టి కాలేజీలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథపురంలోని వీరిశెట్టి కాలేజీలో మంగళవారం మద్దుల శ్రీను ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన కేకును కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్,కనిగిరి జనసేన ఇంచార్జి వరికూటి నాగరాజు,హల్చల్ జహీర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాసరావు,యుద్ధం మహేష్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, జనసేన లీడర్ ఇనగంటి శైలజ, గేమ్స్ డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, నాగరాజు, వీరిశెట్టి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్వాక్రా గ్రూపు మహిళలు యూనిట్ ద్వారా జీవనోపాధిని పెంచుకోవాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళలు ఏదొక యూనిట్ పెట్టుకొని జీవనోపాధిని పెంచుకోవాలని ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలియజేశారు. మంగళవారం మండల వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి అధ్యక్షతన మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డ్వాక్రా గ్రూపులో ఉన్న ప్రతి ఒక్కరూ ఏదొక యూనిట్ పెట్టుకొని జీవనోపాధిని పెంచుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే గేదెలు, గొర్రెలు, కోళ్ళు, గడ్డిపెంపకం అరకు కాఫీ, షెడ్ నెట్స్ యూనిట్స్ పెట్టు కావాలని తెలియచేశారు. కిచెన్ గార్డెన్స్ సర్వే, యస్‌హెచ్‌జి స్ట్రాటప్ డేటా, లోకస్, విఓ బుక్స్ అప్డేషన్, ఆన్లైన్ సిబిఓ అకౌంటింగ్, స్త్రీనిధి, ఉన్నతి సిఐఎఫ్ రికవరీ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐబి డిపిఎం కె.రవికుమార్, ఏపియం తూమాటి రాజారావు, సిసిలు పేరయ్య, దేవిడ్, అకౌంటెంట్స్ మల్లీశ్వరి, అంకిత విఓ అధ్యక్షులు, విఓఏలు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత వైయస్సార్ వర్ధంతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగింది. కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాల మేరకు ఉలవపాడులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలోని పేషెంట్లకు బ్రెడ్లు,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతు రాజు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రటరీ వెలిచెర్ల ధనకోటి, నియోజవర్గ యూత్ అధ్యక్షులు మద్దసాని నవీన్, నియోజకవర్గం పెన్షన్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం, ఎంపీపీ ప్రతినిధి మోహన్ బాబు, వైస్ సర్పంచి ప్రతినిధి కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం, పార్టీ నాయకులు చేజర్ల వెంకటరామి రె డ్డి, వెలిచెర్ల చంద్రశేఖర్, చింతం నిశాంత్ రెడ్డి రఘురెడ్డి, వేమూరి వెంకన్న, అనురాధ, దస్తగిరి, బాలకోటయ్య, చంద్రమౌళి, తిరుపాలు, దాసరి రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల కేంద్రాలపై ఎస్సై తనిఖీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాల్లో మంగళవారం ఎరువుల కేంద్రాలపై యూరియా నిలువలపై ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం రసాయనిక, ఎరువులు, పురుగు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ గోడౌన్‌లో ఉన్న స్టాకు కు, స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న స్టాకుకు సమానంగా ఉండాలని హెచ్చరించారు. అనుమతులు లేని ఎరువులు, పురుగుల మందులను విక్రయిస్తే చర్యలు తప్పవు అన్నారు. గోడౌన్లో నిలువలు ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత సృష్టించవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహారాజ్‌కి జై



చీమకుర్తి, మేజర్‌న్యూస్: జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ... చీమకుర్తి లో వినాయకుని నిమర్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక మండపాలలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహాలకు ఆయా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు నిమజ్జన కార్యక్రమాలకు భారీగా తరలివచ్చారు. నిమర్జన కార్యక్రమాలలో చిన్నలు,పెద్దలు యువకులు, మహిళలు భారీగా పాల్గొని ఉత్సాహంగా ఉల్లాసంగా గణేష్ విగ్రహాలను కొత్తపట్నం సముద్రతీరానికి, స్థానిక సాగర కాలువల వద్దకు వినాయక విగ్రహాలను నిమర్జన కార్యక్రమాలకు తరలించారు.. నిమర్జనం కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు నేతృత్వంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మీకోసంలో ఎమ్మెల్యే ఉగ్ర

పి.సి.పల్లె, మేజర్‌న్యూస్: మండలంలో రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల వ్యవస్థ మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన రైతులు,ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో రైతుల రెవెన్యూ భూసమస్యలను పరిశీలించి సక్రమంగా ఉన్నవాటిని పరిష్కరించాలని అదేవిధంగా ప్రజలకు జవాబుదారీ తనంగా పనిచేసి వీలున్నంతమేర సమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసిం హారెడ్డి, తహశీల్దార్ ఉష, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజల మనసులో సుస్థిరస్థానం సంపాదించుకున్న పవన్‌కళ్యాణ్

దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినో త్సవం సందర్బంగా మంగళవారం దర్శిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులు, కూటమి శ్రేణులతో కలిసి కేక్ కట్ పవన్ కళ్యాణ్‌కి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సి పల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, పసుపులేటి చిరంజీవి, కొండయ్య, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, కూటమి శ్రేణులు ఉన్నారు.



## వినాయకునికి పూజలో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 19వ వార్డ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ల దంప తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు , దారం కొండా, తిరుమల వెంకీ, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, కూటమి శ్రేణులు ఉన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్బంగా కూటమి శ్రేణు లు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేపల్లెలో రూ.2.90 కోట్లతో అభివృద్ధి పనులు







రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో వివిధ నిధుల క్రింద మంజూరైన రూ.2.90 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని అభివృద్ధి పనులను ఆయన ప్రారంభిం చారు. పట్టణంలోని 2వ వార్డులో రూ.14 లక్షల రూపా యలతో నూతనంగా నిర్మించిన అనగాని సత్యప్రసాద్ పార్కు ను ప్రారంభించారు. పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను గురించి అధికారులతో చర్చించారు. వాకింగ్ ట్రాక్, లైటింగ్, ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు, ఆహ్లాదకరంగా ఉండే గ్రీనరీ సౌకర్యాలు త్వరితన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలన్నారు. 27, 28 వార్డులలో కోటి రూపాయల నిధులతో నిర్మిం చిన సీసీ రోడ్లు, డ్రైన్ లను ప్రారంభించారు. మరో కోటి రూపాయల నిధులతో చంద్రమౌళి పార్కు నుండి పేటేరు వరకు 2.5 కిలోమీటర్ల వరకు పైప్ లైన్ పనులకు శంకు స్థాపన చేశారు. 9వ వార్డులోని అన్న క్యాంటీన్ వద్ద రూ.10.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. చంద్రమౌళి పార్కులో రూ .26 లక్షల రూపాయల నిధులతో రీ మోడలింగ్ చేసిన పనులను, డిగ్రీ కాలేజ్ లో రూ.25 లక్షల రూపాయల నిధులతో ఓపెన్‌జిమ్‌ను ప్రారంభించారు. అనంతరం 13వ వార్డులో ఏ ఎస్ పి హిల్స్ లో రూ.45 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు ను ప్రారంభిం చారు. ఆర్డీవో రామలక్ష్మి, డిఎస్పి ఏ శ్రీనివాసరావు, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, కమి షనర్ సాంబశివరావు, కృష్ణ పశ్చిమ బెల్ట్ ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు, మంత్రి సోదరులు శివప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివా సరావు (జి.ఎస్) ,ఆకురాతి మల్లికార్జున రావు, మంత్రి వ్యక్తిగత సహాయ కులు ధర్మతేజ, పట్టణ అధ్యక్షుడు మేక రామకృష్ణ, గోగి నేని పట్టాభి రామారావు, గూడవల్లి బాబూరావు, మీడియా కోఆర్డినేటర్ వేమూరి అజయ్‌బాబు పాల్గొన్నారు

# 353 మంది లబ్ధిదారులకు ప్లాట్ల కేటాయింపు: ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు-గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలంలోని మోచర్ల గ్రామం వద్ద రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామం కర్లపాలెం ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ఆర్ అండ్ ఆర్ కాలనీలో మంగళవారం లాటరీ ద్వారా 353 మంది లబ్ధిదా రులకు ప్లాట్ల కేటాయింపు కార్యక్రమానికి సబ్ కలెక్టర్ దామెర హిమవంశి, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్లపాలెం గ్రామస్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలో ప్లాట్లు కేటాయించ డం ఎంతో ఆనందంగా ఉందని,కాలనీలో అన్ని మౌలిక వసతులు ప్రభుత్వమే కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాన్నీ విమర్శిస్తూ ఆవులవారి పాలెం, మొండివారి పాలెం గ్రామస్తుల కొరకు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించ కుండా చేతులు దులుపుకుందని, స్మశాన వాటిక స్థలాన్ని కూడా ఇవ్వలేకపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్మశానవాటిక స్థలం కేటాయించి, మిగిలిన పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తులు ఎదు ర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, డిపిఆర్‌లో మౌలిక వసతులు లేని అంశాలు తమ దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆవులవారిపాలెం, మొండివారిపాలెం కాలనీలలో ప్లాట్ల పొజిషన్ సర్టిఫికెట్ల క్లియరెన్స్ ఇవ్వకపోవడం వల్ల ప్రజలకు బ్యాంకు లోన్లు రాక ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించి క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇవ్వాలని సబ్ కలెక్టర్‌ని కోరారు. కర్లపాలెం నిర్వాసితుల కోసం అద్భుతమైన సదుపాయాలతో కాలనీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్ : పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ నాయకుడిగా సామాజిక మార్పు కోసం పరితపించే మహోన్నత వ్యక్తి అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన గాని సత్యప్రసాద్ కొనియాడారు.మంగళవారం జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి అనగాని జనసైనికుల తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ నాయకుడిగా సామాజిక మార్పు కోసం పరితపించే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు,, కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము,జనసేన పార్టీ నాయకులు అల్లం శెట్టి నరేష్ బాబు, జనసేన లీగల్ సెల్ నాయకులు మెండు సుబ్బా రావు, లాయర్ గిరిధర్, మలిశెట్టి సాయి పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అన్న క్యాంటిన్ వద్ద ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గిద్దలూరు జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు, జనసేన నాయకులకు, కూటమి శ్రేణులకు తినిపించారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం నడుం బిగించి, సీఎం బాబుతో పాటు తన వంతు కృషి చేస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి గిద్దలూరు



నియోజకవర్గ ప్రజల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ ఒక శక్తి అని అతను చాలా ముక్కుసూటి మనిషి అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల జనసేన అధ్యక్షులు అనరాజుల రాజశేఖర్, జనసేన వీర మహిళ అనరాజుల దుర్గ, జిల్లా నాయకులు లంకా నరసింహా రావు, ఉదయగిరి మల్లిఖార్జున రావు, గజ్జలకొండ నారాయణ, కాల్వ బాల రంగయ్య, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

పామూరు, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైకాపా పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పామూరులో వాడవాడలా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా కందుకూరు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి వైకాపా మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని వైకాపా కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం ప్రాణం అర్పించిన మహానాయకుడని ఆయన చూపిన మార్గంలోనే సీఎం జగన్ నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వైకాపా నేతలు గట్ల కొండారెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి,ఎలికా అచ్చయ్య, కోడూరి రామసుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గోవిందయ్య, కందుల శ్రీనివాసులు రెడ్డి, బారా సరీప్, శ్రీరామ్ శ్రీను, లక్ష్మి, గాయకవాడ సుభాషిని, మిరియం రామారావు, మిరియం పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

**జనసైనికుల సంబరాలు, సేవా కార్యక్రమాలు, ఆలయాల్లో పూజలు**

**జిల్లా పార్టీ కార్యాలయంలో, డివిజన్లలో బర్త్‌డే వేడుకలు**

**వేడుకల్లో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, కంది రవిశంకర్**

**బాపూజీ కాంప్లెక్స్‌లో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. జనసేన శ్రేణులు నగరంలో బర్త్‌డే వేడుకులే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకల్లో ఒడా ఛైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ నాయకులు కంది రవిశంకర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. బాపూజీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. బర్త్‌డే కేక్‌ను కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఒంగోలులో కొనసాగాయి. ముందుగా ఒంగోలులో మంగమ్మ కాలేజీ వద్ద గల ఆంజనేయ స్వామి గుడిలో వీర మహిళలు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం 50వ డివిజన్ నెహ్రూ కాలనీలో జనసేన యువత ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జనసేన జెండా ఆవిష్కరించారు. తదనంతరం జనసేన పార్టీ నాయకులు పర్వత్ రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో రిమ్స్ హాస్పిటల్‌లో పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. తదుపరి బాపూజీ కాంప్లెక్స్‌లో పల్లపోతు శీను ఆధ్వర్యంలో కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,




ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, పార్టీ నాయకులు కంది రవిశంకర్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కేక్ కట్ చేసి డిప్యూటి సిఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. అక్కడ నుండి 31వ డివిజన్ సీతారాంపురంలోనీ సమత వృద్ధాశ్రమంలో డివిజన్ అధ్యక్షులు అంకబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. తదుపరి పేస్ కాలేజీ వద్ద జనసేన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డీజేతో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం 9వ డివిజన్ కొత్త బైపాస్ వద్ద డివిజన్ అధ్యక్షులు నరసింహారావు ఆధ్వర్యంలో కేక్ కట్ కటింగ్, 12వ డివిజన్ మరాఠీ పాలెంలో జనసేన నాయకులు జగతాపి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 14వ డివిజన్ సంతపేటలో డివిజన్ అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తదనంతరం బొమ్మరిల్లులో జనసేన నాయకులు సురేష్ అగరం, వినోద్, అజయ్ కేక్ కట్ చేసి నిత్యవసరాలు పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. 31వ డివిజన్ వడ్డుపాలెంలో జనసేన నాయకులు బండారు శేషగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. 32వ డివిజన్ అధ్యక్షులు దండే సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ కటింగ్ చేపట్టారు. 46వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల అంకరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పైన ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు





నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, దండే అనిల్, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, తోట శబరి, మాల్యాద్రి నాయుడు, నవీన్, 16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు రాజేంద్ర, జనసేన నాయకులు స్టార్ లైట్ అకాడమీ డైరెక్టర్ కెవిఆర్, మహమ్మద్ యునిస్, ముత్యాల అరవింద్, అగరం సుబ్బారావు, చెన్ను నరేష్, వీర మహిళలు నక్కా ప్రమీల, వై.అనూష తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే ఉగ్ర కృషితో కనిగిరి అభివృద్ధి

**దివాకరపల్లిలో రిలయన్స్ బయోగ్యాస్ ప్రహరీకి శంకుస్థాపన**

**రూ.139 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి ప్రాజెక్టు**

**చంద్రబాబు దూరదృష్టి, లోకేష్ సారథ్యంతోనే సాధ్యం**

**స్థానికులకే ఉపాధి అవకాశాలు, రైతులకు లాభాలు**

**ఎమ్మెల్యే ఉగ్ర శ్రమతో మారనున్న కనిగిరి రూపురేఖలు**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

కనిగిరి అభివృద్ధి దిశగా చారిత్రక అడుగు పడింది. పీసీపల్లి మండలంలోని దివాకరపల్లిలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ప్రహరీ గోడ నిర్మాణానికి మంగళవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ సారథ్యం, రిలయన్స్ అంబానీ భాగస్వామ్యంతో రూ.139 కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్ కనిగిరి భవిష్యత్తును మలుపు తిప్పబోతోంది. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పూర్తయితే వలసలు గతమవుతాయి. స్థానిక యువతకు ఊర్లోనే ఉపాధి లభిస్తుంది. రైతుల ఉత్పత్తికి పెరిగిన విలువ వస్తుంది. పేదరికానికి చెక్ పడుతుంది. కనిగిరి అభివృద్ధి కొత్త శకం మొదలవుతుంది. ఈ ప్రాజెక్టు సాధ్యమయ్యేలా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేసిన కృషి విశేషం. ప్రజల ఆశలు నిజమయ్యేలా నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వంతో చర్చలు జరిపి పెట్టుబడులను ఆకర్షించి చివరికి ఈ ప్రాజెక్టును కనిగిరికి తీసుకువచ్చారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కృషితో కనిగిరి రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పాలకేంద్రం దగ్గర గల శ్రీ ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం ఆవరణలో మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్ని కేక్ కటింగ్ చేసి అంగనవాడి పిల్లలకు బేబీ చైర్‌లను పంపిణి చేసి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన సంతనూతలపాడు సమన్వయకర్త కందుకూరి బాబు, మాజీ జెడ్పిటిసి వివరం గోవిందయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామేపల్లి శ్రీనివాసరావు, జనసేన కార్పొరేటర్లు మలగా రమేష్, నూకతోటి మస్తానమ్మ, ఈశ్వరరావులు జన సేన నాయకులు ఆకుల సాంబ శివ నాయుడు 41వ డివిజన్ అధ్యక్షులు పేర్నమిట్ట శ్రీనివాస్ పవన్, 42 డివిజన్ అధ్యక్షులు చల్లా కృష్ణ, 40వ డివిజన్ అధ్యక్షులు ఇడుంపల్లి మధు, ఒంగోలు నగర జనసేన నాయకులు కిషోర్ నాయుడు, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి కందుకూరు వాసు, జనసేన జిల్లా నాయకులు కందుకూరి ఆంజనేయులు, బిజెపి నాయకులు రాంబాబు, మండల బిజెపి అధ్యక్షులు బాలినేని కళ్యాణ్ రెడ్డి, జనసేన మండల నాయకులు మాదా సుబ్బారావు, రామిశెట్టి బాబు, బెల్లంకొండ హరికృష్ణ, రవి, ఆకుల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మువ్వా శ్రీనివాస్, పోకల సురేష్, ఆంజనేయులు, బండి శీను, ఏదుండ్ల రాజు, మలిసెట్టి శ్రీను, నువ్వు రమణయ్య, సోమిశెట్టి అనిల్ ఖలీల్ బాషా, జన సైనికులు, అవినాష్ సునీల్, కరేళ్ల సాయి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. నేషనల్ సెక్యూరిటీ డేటా బేస్ కి చెందిన ఎక్స్ పర్ట్స్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ కె. ప్రదీప్, బాపట్ల జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ విద్యార్థులకు ఏపీకే ఫైల్స్, ఓటీపీ పుల్లింగ్, బెట్టింగ్ యాప్స్ మోసాల గురించి వివరించారు. వాట్సాప్, ఇన్ స్టా, ఫేస్ బుక్, మన బ్యాంకు ఖాతాలు, ఆధార్ డేటా తదితర ముఖ్యమైన డేటా చోరికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయనమని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి అన్నారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, సీఎస్ ఈహెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకు ఎరువులను విక్రయించాలి

### ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎరువుల దుకాణాల్లో అధికారులు చీమకుర్తి సిఐ సుబ్బారావు, మండల వ్యవసాయధికారి డి. వి.భాస్కర్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో యూరియా నిల్వలను తనిఖీలు చేశారు. ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్నా ప్రతి డీలర్ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకు ఎరువులను విక్రయించాలని, లేకు ంటే చర్యలు తప్పవని ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు.

## ఉపాధి హామీ పెండింగ్ నిధులు

# రూ.10 కోట్లు విడుదల

**నాడు కక్షతో నిధులివ్వకుండా ఇబ్బందులు**

**నిధులు విడుదలకు చొరవ చూపిన డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



టంగుటూరు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాకు నరేగా పెండింగ్ నిధులు రూ.10కోట్లు విడుదలయ్యాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మంగళవారం నాడు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు నరేగా పెండింగ్ నిధులు రూ.10కోట్లు విడుదలయ్యాయని, త్వరలో ఈ నిధులు పనులు చేసిన వారి ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం కేవలం కక్షతో నిధులివ్వకుండా పనులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసిందన్నారు. తాము చెప్పిన మాట ప్రకారం పెండింగ్ నిధులు చెల్లిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలోనే ప్రకాశం జిల్లాలో రూ.170 కోట్లతో నరేగాలో అభివృద్ధి పనులు చేశామని, పంచాయతీ రాజ్‌లో రూ.140 కోట్లతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మించామన్నారు. ఈ సందర్భంగా నిధులు విడుదలకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆవులమంద ఈక్రాప్‌లో నిర్లక్ష్యం




**రైతు సేవా కేంద్రం తలుపులు తెరవని పరిస్థితి**

**వేలాది ఎకరాల్లో సాగు కేవలం 170 ఎకరాలకు మాత్రమే నమోదు**

**వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం - యూరియా కొరతతో రైతన్నల అగచాట్లు**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

కురిచేడు మండలంలోని ఆవులమంద రైతు సేవా కేంద్రం వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం కారణంగా తెరవలేని స్థితిలో ఉంది. వేలాది ఎకరాల సాగులో ఉన్నప్పటికీ కేవలం 170 ఎకరాలకు మాత్రమే ఈక్రాప్ నమోదు జరగడం వల్ల రైతులు పంటల అమ్మకానికి, మద్దతు ధర పొందడానికి కష్టాలు ఎదుర్కొనే పరిస్థితి రానుంది. సచివాలయం పరిధిలో ఉన్న రైతులు పండించిన పంటలను ఈక్రాప్ చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికీ నమోదు చేయడంలో అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారు. రైతులకు వ్యవసాయ పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో యూరియా లేకపోవడం వల్ల రైతులు అగచాట్లు పడుతున్నారు. కార్యాలయానికి వెళ్లినా తలుపులు మూసివేయడం వల్ల ఎవరికి చెప్పుకోలేక కాళ్లు అరిగేలా తిరిగి వస్తున్నారు. కురిచేడు మండల వ్యవసాయ అధికారి జాడే కనిపించడం లేదు. వ్యవసాయ పనులు ప్రారంభమైన దాదాపు 20 రోజులు కావస్తోంది. ఇప్పటి వరకు యూరియా కేవలం 20 టన్నులు మాత్రమే అందజేశారని, పూర్తిస్థాయిలో పంపిణీ జరగాలంటే దాదాపు 80 టన్నులు అవసరం ఉందేని సమాచారం. గ్రామాల్లో ఏ పంట వేసినా అది కేవలం గూగుల్ మ్యాప్‌లోనే నమోదు మాత్రమే, కానీ ఆచరణలో రైతులకు ఎలాంటి సహాయం అందడం లేదు. జిల్లా అధికారులు తక్షణం చొరవ తీసుకుని రైతు సేవా కేంద్రం తలుపులు తెరిచి ఈక్రాప్ ప్రక్రియను పూర్తి చేసి యూరియా సరఫరాను అందుబాటులో ఉంచడం ద్వారా రైతుల నష్టాలను తగ్గించవచ్చని లేకపోతే పంటల భవిష్యత్ ప్రమాదంలో పడే పరిస్థితి తీవ్రమవుతుందని రైతులు కోరుతున్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన నవోదయ రీజినల్‌స్థాయి కళాఉత్సవ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని పి.ఎం. శ్రీ నవోదయ విద్యాలయం, రీజినల్ స్థాయి కళా ఉత్సవ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రిమ్స్ ఆడిటోరియంలో జరిగిన ఉత్సవాల్లో నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ రీజియన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ నికోబార్, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 165 మంది బాలబాలికలు, అధ్యాపకులు తరలివచ్చారు. ముఖ్యఅతిథి ఒంగోలు రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్ సరస్వతి ప్రతిమకు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో పోటీలను ప్రారంభించారు. అనంతరం కుమారి నేహా, 11వ తరగతి చేసిన భరతనాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. గౌరవ అతిథిగా వచ్చిన నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ బండి చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సహపాఠ్య కార్యకలాపాలైన నృత్యం, గానం, చిత్రలేఖనం, శిల్పకళ వంటి లలిత కళలు అభ్యసించడం ఎంతో లాభదాయకమని, ఈ రీజినల్ కళాఉత్సవాలను ఒంగోలు లోనే జరపడానికి నిర్ణయం తీసుకోవడం వెనుక ఒంగోలుకు గల సాహిత్య, సాంస్కృతిక, కళా నేపథ్యం కారణమని, ఈ జిల్లా సినీనటి భానుమతి వంటి బహుముఖీన ప్రజ్ఞాశాలి, టి. కృష్ణ, ముత్యాల సుబ్బయ్య, బి.గోపాల్ వంటి దిగ్గజ దర్శకులు, మూవీ మొఘల్ డి.రామానాయుడు వంటి శత చిత్ర నిర్మాత, ప్రజా నాట్య మండలి వంటి కళాకారులకు జన్మనిచ్చిన పుణ్య క్షేత్రమని తెలిపారు. మరొక ప్రత్యేక అతిథి నవోదయ విద్యాలయ సమితి, విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ప్రభాకరరెడ్డి నవోదయ విద్యాలయాలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, విభిన్న సంస్కృతుల నేపథ్యంతో వచ్చిన ఈ విద్యార్థులు ప్రదర్శించబోయే నృత్య గాన, శిల్ప, చిత్రకళా విన్యాసాలు మన ఏకత్వానికి తార్కాణంగా నిలుస్తాయన్నారు. మరొక అతిథి నవోదయ విశ్రాంత ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఈ కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి విశాఖపట్నం నవోదయ ప్రిన్సిపాల్ డా. వై.యస్.యస్. చంద్రశేఖర్, ఖమ్మం ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులు, ఆదిలాబాద్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి పార్వతి, గుంటూరు వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, విశేష సహకారం అందించడానికి మ్యూజిక్ టీచర్స్ రవిశంకర్, శాంతిశ్రీ, మహాదేవ నాయక్, సనద్ సాహు, ఆర్ట్ టీచర్స్ నాగమల్లేశ్వరరావు, జేమ్స్, వీర రాఘవ చక్కని ప్రణాళికను సిద్ధం చేశారు. ఒంగోలు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ సి.శివరామ్ మాట్లాడుతూ విద్యలో కళలు లేదా కళా విద్య - అంటే కేవలం కళలను మాత్రమే బోధించడం కాకుండా కళాత్మక అనుభవాల ద్వారా విద్యను నేర్చుకోవడం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వ్యాఖ్యాతలుగా ఒంగోలు ఆంగ్ల అధ్యాపకులు చెరుకూరి అయ్యన్న, గుంటూరు నవోదయ వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు వ్యవహరించారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి



దొనకొండ, మేజర్‌న్యూస్: డాక్టర్ వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి మండల కన్వీనర్ కాకర్ల కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు విద్యా వైద్య రంగాలలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరిగోర్ల ఉషా మురళి, కాలూరి అజయ్ రమణ, ఇండ్ల శ్రీనివాసులు, జొన్నకూటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ఆశయం: మంత్రి అనగాని

నగరం, మేజర్‌న్యూస్: విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని, పేద కుటుంబాలకు మరింత ఆర్థిక భారం తగ్గుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి ఉచిత ప్రయాణ పథకం విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్వేచ్ఛకు గౌరవానికి ప్రతీక స్త్రీ శక్తి పథకమన్నారు. ఆడబిడ్డలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతూ తమ కాళ్ళపై నిలబడి వ్యాపారాభివృద్ధి చేసుకునేందుకు కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలు 74 శాతం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని, తద్వారా ప్రభుత్వంపై ఏడాదికి 2 వేల కోట్ల రూపాయిల భారం





పడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు 5–10 లక్షలకు పెంచారని, 2.5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, పంతాని మురళీధరరావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, మోర్ల శ్రీనివాసరావు, లుక్కా గుడారంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులు దుకాణాల్లో తనిఖీ చేసిన సిఐ, ఎస్సై

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎరువుల దుకాణదారులు యూరియా డిఏపి 28 28 తదితర పలు కంపెనీల ఎరువు కట్టలను కొందరు దుకాణదారులు కావాలని నిల్వ ఉంచి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్న విషయాన్ని తెలుసుకొని మండల కేంద్రంలోని త్రిపురాంతకంలో ఎరువులదుకాణాలను త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాన్, ఎస్ఐ శివ బసవరాజ్‌లు తమ సిబ్బందితో వెళ్లి దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల పని నుంచి పదిమందికి పని కల్పించి ప్రతి ఒక్కరికి పట్టెడు అన్నం పెట్టే రైతు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఎరువులను అధిక ధరలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను సిఐఎస్ఐలు కఠినంగా హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా ఎరువులు నిల్వ ఉంచి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించిన విక్రయించిన దాడులు నిర్వహించి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదుచేస్తామని వారు హెచ్చరించారు. వీరి వెంట ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## నాగిడి గాయత్రిని అభినందించిన మంత్రులు అనగాని, గొట్టిపాటి

నగరం, మేజర్‌న్యూస్: జమ్మూ అండ్ కాశ్మీర్‌లో ఇటీవల నిర్వహించిన ఖేలో ఇండియా (వాటర్ ఫెస్టివల్) జాతీయ స్థాయిలో స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో తృతీయ బిసిఏ చదువుతున్న విద్యార్థి నాగిడి గాయత్రి ద్వితీయ స్థానం పొందినందున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు సత్కరించారు. గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి కళాశాలకు వన్నె తెచ్చిన గాయత్రిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, వైస్ ప్రసిడెంట్ ఎన్‌వీకె ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి తదితరులున్నారు.

## పిఆర్సీ కమిషన్ నియమించాలి: సిహెచ్‌వి సురేష్



సూర్య ప్రతినిధి బాపట్ల: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిల వివరాలు పే స్లిప్పులో వచ్చేలా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ సురేష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం సమావేశం అధ్యక్షులు సిహెచ్ సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన కనీసం పిఆర్సి కమిషన్ నియమించలేదు అన్నారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను చేరవేసే ఉద్యోగుల గురించి ప్రభుత్వం ఆలోచించకపో వడం బాధాకరమన్నారు. ప్రతి ఉద్యోగి గత రెండు సంవత్సరాలుగా ఆర్థిక ప్రయోజనాన్ని కోల్పోతున్నారన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఎల్ లో కనీసం రెండు డీల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ఎం మాధవి, బి వెంకటేశ్వర్లు, కే నెహ్రూ బాబు, సిటీ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మహబూబ్ బాషా, సుమంత్ రాజ్, బాపట్ల రెవెన్యూ డివిజన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రీ బ్రహ్మయ్య, పి.బి.కె విష్ణు ప్రసాద్, చీరాల డివిజన్ కార్యదర్శి పి సురేష్, రేపల్లె డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు టీ చంద్రశేఖర్, కే వెంకటేశ్వరరావు రెవిన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీను మాస్టర్‌ను సన్మానించిన గ్రామస్తులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాలలో హిందీ ఉపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు ఇటీవల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభ అవార్డు పొందడంతో చిన్న దోర్నాల గ్రామస్తులు పాలకీటి శ్రీనివాసులు, గాదె కాశీరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యక్కలి వెంకట సుబ్బారావు పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.కోటేశ్వరరావు, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలు, వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవలి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంత మంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో, ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, విక్రయాల వివరాలు, లైసెన్స్ సంబంధించిన పత్రాలు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. అవసరమైనంత స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా గోదాముల్లో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.







## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంకు చెందిన నలుగురు ఉపాధ్యాయులను బాపట్ల జిల్లా విద్యాశాఖ 'జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు'గా సోమవారం ఎంపిక చేసినట్లు ప్రకటించడం జరిగింది. వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జరుబుల శ్రావణి, కటారివారి పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బూసం లలితాంబ, వడ్డెరసంఘం ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పోపూరి రంగారావు, నాయనపల్లి( ఈస్ట్) ఎంపిపి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తెలగతోటి ఇందిర 2025 వ సంవత్సరం వేటపాలెం మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరు ఈనెల 5వ తారీఖున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి, కలెక్టరు మరియు ఇతర ఉన్నత అధికారుల ద్వారా సన్మానించడం జరుగుతుందని వేటపాలెం మండలం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింజల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగ్గిలం శ్రీమన్నారాయణ, యుటిఎఫ్ మండల కార్యవర్గం, సభ్యులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్స్‌కు అభినందనలు తెలియజేశారు.



## ఎరువుల దుకాణాల్లో ఎస్సై ఆకస్మిక తనిఖీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వల నేపథ్యంలో స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో ఉన్నటువంటి పలు గ్రామాల్లోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ ఆయా షాపుల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదినోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండలంలోని సూరే పల్లి,వేమవరం గ్రామాలలో దీవి విద్యాసాగర్ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త,వేమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్పర్సన్ ఊ సా రాజేష్ పాల్గొని వేమవరంలో నూతనంగా నిర్మించిన జెండా దిమ్మను ప్రారంభించి జెండా ఆవిష్కరిం చారు. అనంతరం కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ ఉన్న పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం సూరేపల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిళ్లు,తదితర సామాగ్రి తో కూడిన కిట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, ఉపాధ్యాయ నాగేశ్వరరావు తదితరులతో పాటు ఎర్రంశెట్టి రవీంద్ర,ఎర్రంశెట్టి సత్యనారాయణ జనసేన కార్యకర్తలు పాల్గొని కేక్ కటింగ్ లో పాల్గొని స్వీట్లు పంచిపెట్టారు.

## డాక్టర్ గోగినేని వరప్రసాద్ మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామ ప్రజలకు వైద్య రీత్యా అనేక మందికి చిరపరిచితులైన డా.గోగినేని వరప్రసాద్ ఎంబీబీఎస్ సోమవారం మృతి చెందారు. డాక్టర్ వరప్రసాద్ భట్టిప్రోలు గ్రామంలో 42 సంవత్సరాలు వైద్య సేవలు నిర్వహించారు. అతి తక్కువ ఖరీదుతో వైద్య సేవలు అందించి శస్త్ర చికిత్సలు చేసి భట్టిప్రోలు చుట్టుపక్కల గ్రామాల ప్రజల హృదయాల్లో చోటు చేసుకున్నారు. 1940 సంవత్సరంలో గూడవల్లి గ్రామంలో జన్మించిన ఈయన ఎంబిబిఎస్ పూర్తి అయిన పిదప 1967 లో భట్టిప్రోలు గ్రామం నందు వైద్య సేవలు ప్రారంభించారు. డాక్టర్ వరప్రసాద్ మృతి పట్ల ఆత్మూరు వాలేశ్వరరావు, ఆర్ఎంపీ వైద్యులు తిరువీధుల ఆంజనేయులు,గణేష్, శ్రీనివాసరావు, బూర్లే రామప్రసాదు,బొలిశెట్టి వెంకటేశ్వరరావు,బిటి లతో పాటు పలువురు మెడికల్ షాపుల యజమానులు,రాజకీయవేత్తలు సంతాపం తెలియపరిచారు.


సూర్య దినపత్రికకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పేద, బడుగు, బలహీన వర్గాల గొంతుక నేటిదినపత్రిక సూర్య
19వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టు మిత్రులకు, నియోజకవర్గ ప్రజలకు
హృదయపూర్వక
శుభాకాంక్షలు
19
YEAR
ANNIVERSARY
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ
నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిషత్ అధ్యక్షురాలు ఆళ్ల సుబ్బమ్మ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఆళ్ల ఆంజనేయ రెడ్డి వారి అనుచర గణం తోమండల కేంద్రమైన త్రిపురాంతకంలో పెద్ద ఎత్తున వైయస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ అమరావతి ప్రధానరహదారిలోని త్రిపురాంతకం సెంటర్లో గల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ మాజీ ఎంపీపీఆంజనేయ రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు కలిసి రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఎంపీపీ సుబ్బమ్మ ఆంజనేయ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను తన పాదయాత్ర ద్వారా తెలుసుకుని అందుకు తగిన విధంగా కొన్ని పథకాలను రూపొందించి ప్రభుత్వపరంగా ప్రతి ఒక్కరికి అందేలా పరిపాలన చేసిన మహా నాయకుడని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని వేరువేరుగా రెండు గ్రూపులు ఘనంగా పోలిరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరానికి తగిన పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఉమ్మడి రాష్ట్రంలో ఏకైక నాయకుడు దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి ఒక్కడు మాత్రమేనని ఆయన అన్నారుమండల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు భోజన సదుపాయం కల్పించారు. అదేవిధంగా మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ మల్లికార్జున రావు, సొసైటీ మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు. అనంతరం పోలి రెడ్డి వచ్చిన వారికి భోజనం సదుపాయం కల్పించారు.



## ఏరియా ఆసుపత్రిలో ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని బాలింతలకు రోగులకు బ్రెడ్డు పండ్లు జనసేన నాయకులు పంపిణీ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ, ఆర్ ఎం ఓ ఇమ్మడి సుజాత లక్ష్మి పర్యవేక్షణలో జనసైనికులు వీర మహిళలు గర్భిణీ స్త్రీలకు వార్డులోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టలవాని పాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సేల్ సభ్యురాలు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, దమ్మన్నవారిపాలెం సర్పంచ్ గుర్రపు శాల జగ్గయ్య, మనలి చైతన్య, షేక్ కరీముల్లా, మాజీ దేశ సైనికుడు కె ఆర్ కె నాయుడు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



## కలుజువ్వలపాడు, ఓబాయపల్లె గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సహాయవ్యవసాయ సంచాలకులు, మార్కాపురం బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 ఈ పంట నమోదు కార్యక్రమంలో రైతులందరూ తమ సాగుచేసిన పంటలను, సాగు చేయని బీడు భూములను అన్ని కూడా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి పి.జ్యోష్ణదేవి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, డిఏపి, ఎరువులను కలుజువ్వలపాడు రైతుసేవ కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ-పంటలో నమోదైన రైతులకు ఎరువులను సరఫరా చేస్తామ ని తెలియజేశారు. కార్యక్రమంలో కలుజువ్వలపాడు పశువైద్యాధికారి సౌజన్యభాయి, విహెచ్ఎ సుస్మిత, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మూరు నియోజకవర్గం చుండూరు మండల అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి ఆద్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్నదిన వేడుక మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాస రావు పాల్గోని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా"ఇక్కుర్తి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు చేయటం ఆనవాయితిగా ఉందని 2020లో కరోనా టైంలో తప్పా ఒక్క సంవత్సరం కూడా తప్పకుండా ఈ వేడుకను నిర్వహిస్తూన్నామని, చుండూరు మండలం అంటే వైయస్సార్సిపి కి చినపులి వెందుల అంటారని శ్రీనివాసరావు అన్నారు. ఇలాంటి మండలం కూడా అదికారం లో ఉన్నప్పుడు కూడా అట్టహసంగా పుట్టినరోజు వేడుకలు, ర్యాలీలు నిర్వహించామని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదికారంలో ఉన్నాము కాబట్టి ఎలాంటి ర్యాలీలు లేకుండా కేవలం ప్రజల సమస్యలు మీద మాత్రమే దృష్టి సారించి ఈ అదికారం 15 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఉండే లాగా ప్రణాళికలు తయారు చేశామన్నారు. అభివృద్ధి మీద దృష్టి పెట్టటం జరుగు తోందన్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను అమలు చేయటమే తమ పని అని ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరామ మూర్తి జనసేన కార్యకర్తలు పాల్గోని కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.



## యూరియా నిల్వలపై అపోహలు నమ్మవద్దు

రేపల్లె, మేజర్‌న్యూస్:ప్రతి రైతు యూరియా దొరకదని అపోహలతో అధిక మొత్తంలో కొనుగోలు చేయడం ద్వారా కొరత ఏర్పడుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. మంగళవారం రేపల్లె మండలంలోని పోటుమెరక, కైతెపల్లి గ్రామాలలో వ్యవసాయ అను బంధ శాఖల వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఏ. ఓ మాట్లాడుతూ మండలంలో ని ప్రతి రైతు సేవా కేంద్రంలో ఎరువుల పంపిణీకి కొరకు పెట్టి ఉన్నామని రైతులకు 7 వ తేదీ లోగా అన్ని కేంద్రాల్లో వస్తాయని రైతులు యూరియా యొక్క కొరత ఉంది అనుకొని అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు అని అవసరం మేరకు అంటే ఎకరాకు మూడు సార్లు కలిపి కూడ 2 బస్తాలు సరిపోతుం దని 2025 సంవత్సరానికి గాను ఈ పంట నమోదు కార్యక్రమం గురించి వివరించారు. రైతులు గ్రామాల్లో విఎఎ లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో వి ఏ ఏ గ్రామ రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జనసేన రక్తదాన శిబిరానికి విశేష స్పందన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు పునాది వేసి రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందిస్తూ జన హృదయాల్లో చెరగని ముద్ర పవన్ కళ్యాణ్ కు అరుదైన ఘనత దక్కిందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ వేడుకలు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జన్మదిన వేడుకలలో భాగంగా పవన్ కళ్యాణ్ అభిమానులతో కలిసి కేకు కోసి మిఠాయిలు పంచి టపాసులు కాల్చి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియా వైద్యశాలలో విన్నకోట ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విన్నకోట ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా గాదే వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కావూరు శ్రీనివాస్ రెడ్డిలను విన్నకోట ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు సత్రం కమిటీ చైర్మన్, ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, న్యాయవాది బండి రామ్మూర్తి నాయుడు, కారుమూరి ఆంజినేష్ నాయుడు, కర్లపాలెం మండల అధ్యక్షుడు సాయి కృష్ణ, చిలకల సురేంద్ర, శీలం శ్రీనివాస రావు, గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: దివంగత నేత మా జీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలు మండలంలోని పెద్దపట్టపుపాలెంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కోట్లాది మంది ప్రజల గుండెల్లో బ్రతికే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జయరామ్, రామయ్య, సోమయ్య, ముత్యాలు, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌కు నివాళులర్పించిన గంటా అంజిబాబు

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్దగల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా అంజిబాబు నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుది శ్వాస విడిచే వరకు కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఆయన మరణించిన యావత్ ప్రపంచానికి గుర్తుండిపోయేలా పాలన అందించారని. అన్ని రాజకీయ పార్టీలు ఆయన సుపరిపాలను అనుసరిస్తున్నాయని అన్నారు. ఆయన కోల్పోటం కాంగ్రెస్ పార్టీకి దురదృష్టకరమన్నారు. చేతలేసే విధంగా నేటి రాజకీయాలు వ్యవహ రిస్తున్నాయన్నారు. అధికారం కోసం తప్పటడుగులు వేస్తూ అపరిందల మోపుతున్నారు అని అన్నారు. నాలుగు రోజుల నుండి రాహుల్ గాంధీ పై దుష్ప్రచారం బిజెపి ప్రభుత్వం ఎటువంటి ఆధారాలు నేటికీ చూపించకుండా నరేంద్ర మోడీ తల్లిని విమర్శించినట్లు సృష్టించి యావత్ భారతదేశమంతటా రాహుల్ గాంధీ పై నెపం మోపుతున్నారని. నానమ్మ వయసు ఉన్న మోడీ తల్లిని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శీలం సాగర్, ధోనేపూడి రవి, మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండలం బలిజేపల్లి గ్రామం కాపు సంఘం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బలిజేపల్లి కాపుసంఘ అధ్యక్షులు కస్తూరి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పేదల పాలిట కల్పతరువుగా కూటమి ప్రభుత్వం చేపట్టే పథకా లు ఉన్నాయని, దానిలో భాగంగా ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మన్యం జిల్లాకు సంబం ధించి అటవీ ప్రాంతంలో నివాసితులైన వారికి రోడ్లు వేయించడం గాని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చటం, డిప్యూటీ సీఎం గారి సహృదయానికి నిదర్శనమని వారు ఈ సందర్భంగా అన్నారు. తదనంతరం స్వీట్లు పంచి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోపిశెట్టి మణికంఠ, ఉమ్మనేని వంశీ, గోపిశెట్టి గంగాధర్, కస్తూరి యశ్వంత్, కస్తూరి హనుమకుమార్, ఆకిశెట్టి బ్రదర్స్, ఆకిశెట్టి శివకృష్ణ, పందిట శ్రీనివాసరావు, కస్తూరి బాలకృష్ణ, గోపిశెట్టి హర్ష, కస్తూరి హరి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మహానేత వైఎస్సార్‌కు అన్నా ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణం లోని స్థానిక గడియార స్తంభం సెంటర్లో మహానాయకుడు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం -పేదల కష్టాలను తీర్చే దీపంలా నిలిచింది. రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఇళ్ల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవన్నీ ఆయన ప్రజలపై చూపిన నిస్వార్థ ప్రేమకు ప్రతీకలు. ఆయన పాలనలో పేదవాడు ఆశతో,రైతు గర్వంతో,విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుతో ముందుకు సాగాడు. ప్రజలను దేవుడిలా చూసిన నాయకుడు వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేరనిపించినా,ఆయన చూపిన మార్గం,వేసిన అభివృద్ధి అడుగులు మనకు శాశ్వత స్ఫూర్తి.ఈ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం." అదే బాటలో తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పరిచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌కు నివాళులర్పించిన వైసిపి నాయకులు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆరోగ్యశ్రీ ప్రధాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి కొనియాడారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డు వ్యాడిసన్ పేట లో వైఎస్ఆర్ విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి ఆదేశాల మేరకు పూలమాలలు వేసి వైఎస్ఆర్సిపి నాయకులు నివాళులు అర్పించారు. మాల్యాద్రి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించిన మహనీయుడు. పేద ప్రజలకు ఉచిత విద్యను అందించిన మహనీయుడు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ ను ఏన్నటికి మరువలేరు. వైయస్సార్ ఆశయాలతో ఏర్పడిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. వైయస్సార్ ఆశయాలతో అమ్మ ఒడి పేద విద్యార్థులకు ఇంగ్లీష్ విద్య అందించిన ఘనత ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రములో నాయకులు నన్నం వెంకటేశ్వర్లు, పుసులూరి వీర రాజశేఖర్, సామేలు దుగ్గిపోగు, తాళ్లూరు కోటయ్య, కటికల నాగేశ్వరరావు, బోసు గుడిపాటి రాజా బాబు తదితరులు పాల్గొన్నారు.





## పిఎం సూర్యఘర్ పట్ల ప్రజల్లో అవగాహన

అద్దంకి, మేజర్‌న్యూస్: పిఎం సూర్యఘర్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి, ఎక్కువ మంది ఈపథకానికి ఆకర్షితులయ్యేలా చూడాలని పురపాలక కమిషనర్ రవీంద్ర అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓసీలకు రూ. 78వేలు, బీసీలకు రూ.98 వేలు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, పదిశాతం వినియోగదారుడు చెల్లించాల్సిన అవసరం లేకుండా నిబంధనల్లో మార్పులు చోటు చేసుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని మెప్మా సిబ్బంది బాధ్యతగా వినియోగదారుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. నెలాఖరు నాటికి అనుకున్న లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎం సత్యవతి, సీఈవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




## ఎయిడ్స్ నియంత్రణలో ఆశా వర్కర్స్ పాత్ర కీలకం

అద్దంకి, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో ఆశా వర్కర్స్ పాత్ర చాలా కీలకమైందని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల మరణాలు తగ్గించడంలో కూడా వారికి తగిన వైద్య సేవలు యొక్క సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత ఉందని అద్దంకి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆషా డే పురస్కరించుకొని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీఐ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నేత్ర సంస్థ బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా ఆధ్వర్యంలో ఇంటర్ స్పైడర్ ఐఇసి అవగాహన కార్యక్రమం ఆశా వర్కర్స్ కి ఏర్పాటు చేయడం జరిగినది. ఆశా వర్కర్స్ వైద్య సేవలు అందించడం కొరకు గృహాలు సందర్శించినప్పుడు వారికి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా సోకుతుందొ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేపించుకోవాలనీ చెప్పారు. కండోమ్ యొక్క ఉపయోగం, కలిగే ఉపయోగాలు గురించి తెలియజేయాలని, జాతీయ టోల్ ఫ్రీ 1097 హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల చట్టం 2017పై పలు అంశాల పైన అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి హెల్ప్ టి ఐ ఔట్రిచ్ వర్కర్స్ టి దుర్గాభవాని, లక్ష్మీ తేజస్విని, హెచ్ ఈ ఓ నాగేశ్వరావు, ఎస్ కే సత్తార్, సూపర్వైజర్ కన్యాకుమారి, పి హెచ్ సి ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధ శరణాలయంలో దివంగత నేతకు నివాళి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయి పేట పంచాయతీ పరిధిలోని నీలకంఠ పురం అనాధ వృద్ధాశ్రమంలో మంగళవారం పందిళ్ళపల్లి శాంతినికేతన్ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మరణం దురదృష్టకరమని, ముఖ్యమంత్రిలలో ప్రజలకు మరింత చేరువైన ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మరిన్ని సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేసి ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనాధ వృద్ధాశ్రమమ అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, సెక్రటరీ సజ్జా జోగేశ్వరావు, నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీలు పెరిసేట్ల పద్మజ, పిచ్చుక సునీత, రామన్న పేట వార్డు మెంబర్ బులసల రామలక్ష్మి, బండ్ల బాబు, గుత్తి సదాశివ రావు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్‌కు ఘన నివాళి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా టంగుటూరు ట్రంకు రోడ్డులోని వైయస్సార్ విగ్రహానికి కొండెపి వైకాపా ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి తన పదవీకాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, నాయకులు పుట్ట వెంకట్రావు, కొమ్ము సురేంద్ర, కసుకుర్తి వెంకటేశ్వర్లు, గుంతోటి శ్రీనివాసరావు, మనోహర్, ప్రభుదాస్, కమలాకర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పాలిట దైవం డాక్టర్ వైఎస్ఆర్: కోన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బాపట్ల వైసిపి ఇన్చార్జ్ రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేర బాపట్ల వైసిపి కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి, బాపట్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్స్‌కి ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోకి రాఘవరెడ్డి మాట్లాడుతూ చెరగని చిరున వ్వుతో పాలన అందించిన గొప్ప పాలకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పాడు బాపట్ల మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి కొనియా డారు. బాపట్ల టౌన్ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ కాగిత సుధీర్ మాట్లాడుతూ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన పాలనను గుర్తుచేసుకున్నారు ప్రతీ కుటంబం వైఎస్సార్ వల్ల లబ్ధి పొందారు. పేద, సామాన్య వర్గాల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ తెచ్చారు. రైతులకు కోసం ఉచిత కరెంట్ ఇచ్చారు. పోలవరంతో పాటు ఎన్నో బహుళార్ధక ప్రాజెక్టులకు శ్రీకారం పుట్టిన వ్యక్తి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన కృషి ఎన్నడూ మరువలేనిది. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



## డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకల్లో నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేనాధిపతి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అని పలువురు నాయకులు అభిమానులు అన్నారు. మంగళవారం డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన సిఎస్‌పురం బస్టాండు కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీకేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సినీరంగంలో నవరసపాత్రలు పోషించి తెలుగుప్రజల అభిమానాన్ని పొందిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అదేవిధంగా రాజకీయరంగంలో జనసేనపార్టీని స్థాపించి సమాజానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందిస్తూ ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం చేసి గత ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించడంలో అంతేకాకుండా జనసేన నూరుశాతం సీట్లు గెలిపించి దేశప్రజల అభిమానాన్ని పొందిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల వెంకటసత్యం, జానపాటి రాజా, యస్.పి.నాయుడు, బోయినరాయుడు, రేనాటి నారాయణ, సంగిశెట్టి శ్రీను, జి.హెచ్. నాయుడు, యస్.కృష్ణ, పి.పవన్, ధనుంజయ్, ఆర్.సుభాష్, యస్.సాయి, పలువురు మెగా అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## అడవులదీవిలో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు వైసిపి మండల కన్వీనర్ యార్లగడ్డ వెంకట రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అడవులదీవి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పాలనకు మానవీయతను జోడించిన పెద్దాయన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ప్రజల సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రాజకీయ నాయకుడిలా కాకుండా రాముడిలా పాలించిన దేవుడు తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసి రాజకీయాలలో విశ్వనీయతకి విలువలు అద్ది రాజాసానికి బాటలు వేసిన పెద్దాయన మరుపురాని మహానేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని సందర్భంగా ఆ మహానీయుని విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యార్లగడ్డ రమేష్ వీరంకి రమణ, పెనుమూడి నరేష్, తోట గోపాలకృష్ణ, వీరంకి అంకయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో పీపుల్ స్టార్.. వెండితెరపై పవర్ స్టార్: విన్నకోట

సూర్య ప్రతినిధి బాపట్ల

వెండితెరపై పవర్ స్టార్ రాజకీయాల్లో పీపుల్ స్టార్ పవన్ కళ్యాణ్ అని బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు. డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 55 మంది రక్తదానం చేస్తే అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన



శిబిరానికి విశేష స్పందన లభించిందని 55 మందికి పైగా రక్తదానం చేయటం చాలా సంతోషదాయకమని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.. విన్నకోట సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతుడు ఆయనకు ఆ శక్తినివ్వాలని ఆయన ఆకాంక్షించారు. పవర్ స్టార్ జనసేన ని డిప్యూటీ సీఎం. ఇది పవన్ కళ్యాణ్ సాధించిన విజయాలు. ఈ ప్రయాణం వెనుక అకుంఠిత దీక్ష వీరోచిత పోరాటం ఆత్మవిశ్వాసం అనే ఆయుధాలు. అందుకే పవన్ కళ్యాణ్ గుండెల్లో పెట్టుకొని కోట్లాదిమంది అభిమానులు ఉన్నారని గుర్తు చేశారు. అడుగడుగునా సామాన్యుడి పక్షం అణువణువునా సామాజిక స్పృహ, మాటల్లో పదును చేతల్లో చేవ... జన సైన్యానికి ధైర్యం.. మాటలకు కట్టుబడే తత్వం పవన్ అన్నదని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో గేమ్ చేంజర్‌గా దేశం మొత్తం ఏపీ రాజకీయాల వైపు చూసేలా చేసిన గొప్ప లీడర్ పవన్ కళ్యాణ్ అని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన సైనికులు, పవన్ కళ్యాణ్ వీర అభిమానులు, విన్నకోట సురేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలను సిఐ ఆకస్మిక తనిఖీ

మార్టూరు, మేజర్‌న్యూస్: యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వల నేపథ్యంలో మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ పలు షాపులలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ పి.సుబ్బారావు వెంట పట్టణ ఎస్ఐ ఎమ్.సైదాబాబు కూడా ఉన్నారు.



## రాజకీయాలకు వన్నెతెచ్చిన నేత వైఎస్సార్

చీరాల, మేజర్‌న్యూస్: రాజకీయాలకు అవన్నీ తెచ్చిన గొప్ప నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పలువురు నాయకులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు స్థానిక గడియార స్తంభం సెంటర్లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతి పాటుబడిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అని కొనియాడారు. తండ్రి అడుగుజాడల్లోనే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, చీరాల పట్టణ పార్టీ అధ్యక్షులు, చీరాల మండల పార్టీ అధ్యక్షులు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్‌కు ఘన నివాళి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక నటరాజ్ సెంటర్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ.వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం భారీ కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి లేని లోటు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, అంబులెన్సులు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఆయన రైతు బంధువుడు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్, యాపిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మ యల్లేష్ యాదవ్, అల్లు రాంభూపాల్ రెడ్డి, గుండారెడ్డి రమణారెడ్డి, దూదేకుల రసూల్, చాట్ల గంగయ్య, లాలూ నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లోని నటరాజ్ సెంటర్లో జరిగిన జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మురళి ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేతి వెంకట మురళి మాట్లాడుతూ పేద ప్రజల కోసం విశాలవంతమైన జీవితాన్ని మన కోసం త్యాగం చేసి ఎన్నో అవమానాలు ఎవరు ఊహించని ఓటమిని తట్టుకొని ప్రజల కోసం నిలబడి భారతదేశ చరిత్రలోనే 100శాతం విజయం సాధించి నిజాయితీకి ఉన్న పవర్ చూపించి మాలాంటి సామాన్యులను రాజకీయం వైపు నడిపించి ప్రజా పోరాటం చేసేలా రాజకీయ నాయకులుగా తీర్చిదిద్ది కూటమి అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన మన అందరి ప్రియతమ నాయకులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హరిక, జనసేన పార్టీ సీనియర్ వేమ దాసయ్య, టిడిపి బట్టు సుధాకర్ రెడ్డి, వెచ్చ హరి గోపాల్, కొప్పుల సుబ్బారెడ్డి, లాయర్ కాశయ్య, జనసేన నాయకుడు గుర్రాల ప్రసాదు, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత సమాజంలో బాలికలు తెలివిగా ఉండాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపురుపాలెం రైల్వే స్టేషన్ సమీపంలోని తేజా స్కూల్లో మంగళవారం విద్యార్థుల కోసం చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ. హరి బాబు ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో మహిళలకు తక్షణ సహాయం అందించడంలో ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలను అరికట్టడంలో కూడా ఇది సహాయపడుతుందని వారు వివరించారు. ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్లో ఇన్స్టాగ్రామ్‌లలో వచ్చే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అత్యవసరం అయితే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అశోక్‌బాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో ని రైల్వే గేట్ సమీపంలోనున్న మహానేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళు లర్పించిన రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వ రికూటి అశోక్ బాబు.మంగళవారం మధ్యాహ్నం అశోక్ బాబు విచ్చేసి ఘనంగా నివాళు లర్పించారు.పదమటి శ్రీనివాసరావు, కుందేటి రమేష్,కే పిచ్చియ్య శాస్త్రి,కౌతరపు పద్మావతి, వేల్పూరి చిన్నారి, నాగేశ్వరరావు, పసుపులేటి ధర్మారావు,వేల్పూరి కోటేశ్వరరావు,పలు గ్రామాల సర్పంచులు,పలు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు ,అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త వైఎస్సార్

నగరం, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డియని మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లుక్కా బాపనయ్య, నిజాంపట్నం కోటేశ్వరరావు, పాగోలు వెంకటేశ్వరరావు, ఖాదర్‌వలి, కొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, బాపట్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పఠాన్ కాలేశావలి, మార్టూరు సర్పంచ్ సునీత భాయ్ రాజా నాయక్, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, కారుచోలా సులేమాన్ వైయస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల యువజన అధ్యక్షులు గొట్టిపాటి ఆనంద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అట్లూరు సుగుణ రావు, పర్చూర్ నియోజకవర్గం ఐటీ వింగ్ సన్నీ, మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, గడ్డం మస్తాన్, హాజీ, బ్యాటరీ సుభాని, మాజీ నెంబర్ కొండ మస్తాన్, ఎస్టీ సెల్ నాయకులు మోష నాయక్, బాబూరావు నాయక్, అనుక్ నాయక్, దారా సురేష్, బండి బాబు, జంగా గ్రేస్ రాజు, నలమాల ఏడుకొండలు, రాయి సతీష్, కోట శీను, వెంకటేశ్వర్లు నాయక్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు వేమూరులో జరిగే సభను జయప్రదం చేయండి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో బుధవారం జరిగే సూపర్ సిక్స్ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఇటీవల మహిళలకు అమలు చేసిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైనందున బుధవారం ఉదయం 10 గంటలకు వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వద్ద " సూపర్ సిక్స్-సూపర్ హిట్ "పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయబడిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేమూరు శాసనసభ్యులు,ప్రియతమ నాయకులు నక్కా ఆనంద బాబు పాల్గొనున్నారని తెలిపారు. కూటమి నాయ కులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నానని సాయిబాబా తెలిపారు.




## పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### రూ. రెండు లక్షల వరకు రైతులకు రుణాలు మాఫీ చేయాలి

### సంయుక్త కిసాన్ మోర్చా ధర్నా, డిఆర్వోకి వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2025 ఆగస్టు 19 న పత్తి దిగుమతిపై 11 శాతం దిగుమతి పన్ను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, జజ్జర జయంతిబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను క్రమబద్ధంగా ద్రోహం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడారు. ధర్నా అనంతరం డిఆర్ఓ ఓబులేసుని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండగుంట సుబ్బారావు, అభ్యుదయ కవి పిన్నిక శ్రీను, సుబ్బారావు, ఎన్ జార్జ్, పిడిఎస్యు రాజశేఖర్, ఓపిడిఆర్ నాయకులు ప్రసాద్, కోపర్తి నరసింహారావు, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు పరిటాల సుబ్బారావు, ఆర్.మోహన్, కంచర్ల శ్రీకాంత్, చెరుకూరి వాసు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇలపావులూరులో వైఎస్‌కు ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు, డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చీమకుర్తి మండలం ఇలపావులూరు గ్రామంలో డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటాలకు మాజీమంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త, డాక్టర్ మేరుగు నాగర్జున పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు,, మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, ఇలపావులూరి గ్రామ సర్పంచ్ పులి రమణమ్మ, కోనేటి సుబ్బు, పులి కోటేశ్వరరావు, కోనేటి కోటేశ్వరావు,.మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,..

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు బాజి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బందారు వెంకట్ సాంబశివరావు, కూటమి నాయకులు రమణ యాదవ్, షేక్ సుభాని, వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై దాడులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఎరువులు, యూరియాలను అక్రమంగా నిర్వహించినను, అదేవిధంగా ఎమ్మార్పీ ధరలు కన్నా అధిక ధరలకు వాటిని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయనున్నట్లు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు హెచ్చరించారు. మండల కేంద్రమైన సంతనూతలపాడులో జిల్లా ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక చంద్ర ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ దుకాణాలపై ఈ మేరకు దాడులు ద్వారా యూరియా నిల్వలను, రికార్డులను పరిశీలించినట్లు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు పేర్కొన్నారు. స్టాక్ రికార్డులు, యూరియా నిల్వలను స్థానిక చంద్ర ఫర్టిలైజర్స్‌లో పోలీస్ సిబ్బంది పరిశీలించారు. రికార్డులు ప్రకారం యూరియా నిల్వలు 49 బస్తాలు సక్రమంగా ఉన్నట్లు పోలీస్ బృందం గుర్తించారు. దీనిపై షాప్ యజమాని పి.వెంకా రెడ్డిని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు ఎరువులు, యూరియాలపై ప్రశ్నించారు. ఈ దాడుల్లో సీఐ శ్రీకాంత్ బాబుతో పాటు సంతనూతలపాడు ఏ.ఎస్.ఐ జి.వెంకట్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేటలో జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల బేస్తవారపేట జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి లంకా నరసింహా రావు ఆధ్వర్యంలో ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ముంతల మధుసుధన్‌రెడ్డి, కంభం మార్కెట్ డైరెక్టర్ దమ్ము తిరుపాలు, మండల కార్యదర్శి మేకల రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖలీల్, మండల నాయకులు బాలేశ్వరావు, సంకుల వెంకటేశ్వర్లు, ఆకుల రమేష్, ఉదయగిరి వెంకటేశ్వర్లు, గోపు మునిశేఖర్ రెడ్డి, అన్నం జనార్దన్ జనసేన వీర మహిళలు లంకా హైమావతి, సంకుల రత్నమ్మ, సరస్వతి, రవణమ్మ బీజేపీ, టీడీపీ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదుకు 15 చివరి తేదీ



దొనకొండ, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ-క్రాప్ నమోదుకు ఈ నెల 15 చివరి తేదీ అని మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ తెలిపారు. మండలంలోని ఇండ్ల చెరువు పి.వెంకటాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి కంది పంటలను పరిశీలించి వాటిలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అలాగే ఎరువుల దుకాణదారులు యూరియా అధిక ధరలకు అమ్మితే దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నారుట్ల గ్రామ శ్రీశైలం ఘాట్ రోడ్ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు. హైదరాబాద్ జిల్లా బండ్లగూడ మండలానికి చెందిన ముక్కెర సాయి కుమార్‌గా పోలీసులు గుర్తించారు. చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేసి ఆత్మహత్య చేసుకున్నాడు అని బంధువులు తెలిపారు. దోర్నాల ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వేములపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో యం వేములపాడుకి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డియం ఘట్టమనేని శ్రీనివాసరావుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేములపాడు గ్రామానికి ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నదని దాని చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల వారు వైద్యం కొరకు ఆస్పత్రికి వస్తారని తెలిపారు. కానీ ఉదయం వస్తే మళ్లీ సాయంత్రం దాకా బస్సు సౌకర్యం లేదని అలాగే గ్రామం నుండి ఉదయం వెళ్ళిన వారు మధ్యాహ్నం బస్సు లేనందున సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఆర్టీసీ డి ఎం మీ ఊరు వచ్చి పరిశీలించి బస్సు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు కంకణాల ఆంజనేయులు గ్రామస్తులు ఏ.నర్సయ్య, ఏ.వెంకటరత్నం, బి.వెంగళరావు కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి బిజాలకోటయ్య పాల్గొన్నారు.

## అగ్రహారం, మల్లాపురంలో 'పొలం పిలుస్తుంది'



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జెసి అగ్రహారం, మల్లాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనాత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలియజేశారు. ఉద్యానవన విస్తరణ అధికారి చిన్న శేషగిరి మాట్లాడుతూ ఉద్యానవన శాఖ తరపున అమలు చేయబడుతున్న పథకముల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, ఉద్యానవన విస్తరణ అధికారి చిన్న శేషగిరి, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పందిల్ల హరిబాబు, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్.ఆది గణేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గురుజేపల్లిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



సంతమాగులూరు మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మండలంలోని గురిజేపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని చేపట్టి పేదవాడి కుటుంబానికి కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ఘనత పేద విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ అంతేకాకుండా 104, 108 అంబులెన్స్ పథకాలను చేపట్టిన ఘనత దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డికి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సురేంద్ర పి రాణి రాజ్ పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్సై వేమన

పొదిలి, మేజర్‌న్యూస్: యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలు మేరకు సీఐ టి వెంకటేశ్వర్లు సూచన మేరకు మంగళవారం ఎస్ఐ వేమన స్థానిక విశ్వనాథపురం ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వేమన ఆయా షాపుల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేతన్నల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కమిటీ సమావేశం మంగళవారం ఉదయం చీరాలలో సిఐటియు కార్యాలయంలో పి.కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవంగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని మరలా ఈ సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవం సదస్సులో ఆయన మరికొన్ని హామీలు ఇచ్చారని వాటి



అమలుకు ఇంతవరకు అలాంటి ప్రయత్నం చేయలేదని ఆయన విమర్శించారు. నేత నేస్తున్న ప్రతి చేనేత కార్మికులకు, చేనేత అనుబంధ ఉపవృత్తుల వారికి నేతన్న నేస్తం 25 వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికుల గత సంవత్సరం బడ్జెట్ లో 5 కోట్లు కేటాయించి విడుదల చేయలేదని మరలా ఈ సంవత్సరం బడ్జెట్లో ఐదు కోట్లు కేటాయించి ఇంతవరకు విడుదల చేయలేదని కావున ఆ నిధులు వెంటనే విడుదల చేయాలని అలాగే రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు రావాల్సిన రాయితీ బకాయిలు 156 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేసి చేనేత సహకార సంఘాలను ఆదుకోవాల్సిందిగా ఈ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు గద్దె హేమ సుందర బాబు, ఐవి ప్రసాద్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పేదల హృదయాల్లో చెరగని ముద్ర వైయస్సార్

రేపల్లె, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రైతు బాంధవుడు డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి మరణించినప్పటికీ పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మేడికొండ అనిల్ అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతి పురస్కరించుకుని నల్లూరుపాలెంలో వైయస్సార్, బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉన్నారని లక్షలాదిమంది ఇంజనీర్లుగా డాక్టర్లుగా తయారయ్యారన్నారు. ప్రతి రైతు కూడా ఆనందంలో మునిగిపోయారని ఆర్థికంగా నిలదొక్కుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియదాసు ఎస్ శ్రీకాంత్ లక్ష్మీనారాయణ మండే కిరణ్ దాసరి సురేష్ పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బొజ్జ గణపయ్య నిమజ్జనోత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని బ్యాంకు సెంటర్ యాదవ బజార్ రజకవీధి నందు వినాయకచవితి సందర్భంగా నెలకొల్పిన గణేష్ విగ్రహానికి మంగళవారం నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడురో జులుగా విశేషపూజలు అందుకున్న బొజ్జగణపతిని ప్రత్యేక పూజలుచేసి అనంతరం పూలమాలలతో అలంకరణ చేసిన ట్రాక్టరుమీద ప్రతిష్టించి అనంతరం మేళతాళాలు బాణ సంచా పేలుళ్లమధ్య యువకులు మహిళలు చిన్నారులు కేరి ంతలు డ్యాన్సుల మధ్య నిమజ్జనానికి బయలుదేరి వెళ్ళారు. గణేష్ మండపం వద్ద భక్తులకు స్థానికులు రావుల గురు మూర్తి కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. అదేవిధంగా నిమజ్జనం సందర్భంగా గణేష్ లడ్డు ను విజయభాస్కర్(ఎలక్ట్రిషియన్) రూ.20వేలు, కలశం మౌలాలి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు అధికసంఖ్యలో పాల్గొనగా సందడి నెలకొన్నది.

## సంఘాల బలోపేతానికి పుస్తక నిర్వహణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధిగా, బలోపే తంగా ఉండాలంటే పుస్తక నిర్వహణ తప్పనిసరి నిర్వహించాలని మండల ఎపిఎమ్ జీ.సుబ్బారావు మహిళా సంఘ సభ్యులకు సూచించారు. మండలం వెలుగు డిఆర్డి ఆధ్వర్యంలో ఎపిఎమ్ సుబ్బారావు పర్యవేక్షణలో సోమవారం నుండి రెండు రోజులు మండల మహిళా సంఘాల సభ్యులకు పుస్తక నిర్వహణపై శిక్షణ కార్యక్రమం వెలుగు కార్యాలయంలో నిర్వహిం చారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ఏరియా కో-ఆర్డినేటర్ లక్ష్మాచారి హాజరై కొత్త సంఘాలు, ఏర్పాటై ఉన్న సంఘాల్లో లీడర్ల బాధ్యతలు, విధులు, ప్రభుత్వ పథకాలు, పుస్తక నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏరియా కో-ఆర్డినేటర్ లక్ష్మాచారి మాట్లాడుతూ సంఘ విధుల నందు పుస్తకాల నిర్వహణ అనేది గుండెకాయ లాంటిదని సక్రమ పుస్తక నిర్వహణ ఆరోగ్యకరమైన, జవాబుదారి



గ్రామ సంఘంగా మారుతుందన్నారు. డిఎంజి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రూపులోని సభ్యురాళ్లకు గ్రూప్‌కి గ్రామ సంఘానికి పుస్తకం నిర్వహణ అనేటువంటిది ప్రతి నెల సిబ్బంది పర్యవేక్షణలో జరగాలని, సక్రమ నిర్వహణ జరగని సంఘాలతో పర్యవేక్షణ చెయ్యాలని సిబ్బందికి సూచించారు. ఎపిఎమ్ సుబ్బారావు మాట్లాడు తూ పుస్తక నిర్వహణ చెయ్యని సంఘాలపై కఠినచర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు శారదమ్మ, సీసీలు స్వామి, లక్ష్మి,మాధవి, వివోఏలు పాల్గొన్నారు.



## ఏపిటిఎఫ్ గిద్దలూరు సభ్యత్వ కాంపెయిన్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కాంపెయిన్‌లో పాధ్యాయవర్గం ప్రభుత్వం పట్ల తీవ్ర నిరాశ నిస్పృహతో ఉన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదు అని, సి.పి.ఎస్. రద్దు చేయలేదని, పి.ఆర్.సి అమలు చేయలేదని డిఏలు ప్రకటించలేదని, ఉన్నత పాఠశాలలో విద్యాశక్తి పేరుతో జరుగుతున్న కార్యక్రమం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తగిన వసతులు లేకుండా ఈ కార్యక్రమం అమలు చేయడం కాస్తసాధ్యమైన విషయమని ఉపాధ్యాయులు అభిప్రాయపడు చున్నారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో ఏ.పి.టీ.ఎఫ్ రాష్ట్ర మాజీఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా అదనపు కార్యదర్శి ఎస్.హెచ్.కబీర్, జిల్లా ఉపాధ్యక్షుడు టి.పాండు రంగస్వామి, జిల్లా కార్యదర్శి జి.పాండు, జిల్లాఅకడమిక్ కమిటీ సభ్యులు డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## చెన్నైలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం చెన్నై నగరంలో మండలానికి చెందిన పలువురు కూటమి నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫాతిమా ఆశ్రమంలో వృద్దులు చిన్నారుల మధ్య కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలువురు సినీ రాజకీయ రంగంలో రాణించి ప్రజల అభిమానాన్ని పొందిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు.అదేవిధంగా ప్రజాసేవ సమాజసేవలో ఆదర్శంగా నిలిచి రాష్ట్రప్రజల సంక్షేమాభివృద్ధికి కృషిచేస్తూ ఉప ముఖ్యమంత్రిగా కీలకమైన ఆరుశాఖలను నిర్వహిస్తూ పరిపాలనదక్షుడుగా పేరుగాంచిన పవన్ కళ్యాణ్ ప్రజల ఆశీస్సులు నిరంతరం ఉండి మరింత ఉన్నతపదవులు పొందాలని కోరుకుంటూ పవన్ కళ్యాణ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి రవికుమార్, మండల సొసైటీ డైరెక్టర్ తోట నారాయణ, మారెళ్ల రవికు మార్, కోటగిరి కిషోర్, సుధాకర్, నాగులు, మండలానికి చెందిన కూటమి అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మాట తప్పని, మడమ తిప్పని వైఎస్సార్ ఓ ప్రభంజనం అని మున్నం వెంకటనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆరోగ్యశ్రీ ప్రధాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్ర మన్ని చిన్నగంజాం మండలంలోని మార్కెట్ సెంటర్ లో గల వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి బాధ్యులు గాదె మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాదె మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘణనివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపా ధ్యక్షులు మేడికొండ సునీల్, అనుమాలశెట్టి రామకృష్ణ, మండల సెక్రెటరీ ఆసోది సూర్యనా రాయణరెడ్డి, గుమ్మడి ఉమా శంకర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాటి ఏడుకొండలు, కొల్ల వెంకట సుబ్బారావుచౌదరి, నియోజకవర్గ ఎంప్లాయిస్, పెన్షనర్స్ అసోసియేషన్ వింగ్



అధ్యక్షులు మార్కాపురం వెంకట రామారావు, బాపట్ల జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండూరు గోవిందు, బాంబే శ్రీను,మహేష్, పటాన్ సుభాని, ఎరిజర్ల నోహను, ఎర్రిచర్ల బర్నబా, వాటుపల్లి రాములు, షేక్ సైదా, వాటంబేటి బసవయ్య, మీసాల రవి, వాటంబేటి శ్రీరాములు, షేక్ గఫూర్, షేక్ కరీముల్లా, కొండపాటూరు చిన్న బ్రహ్మయ్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే స్వంత నిధుల నుంచి వృద్ధుడికి పెన్షన్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2వ వార్డులోని నరసింహాస్వామి మెట్ల సమీపంలో నివాసం ఉంటున్న మోడీగారి పుల్లయ్య అనే వృద్ధుడికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తన సొంత నిధుల నుండి పెన్షన్ రూ.4వేలను అందచేశారు. పెన్షన్ నగదును స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం మోడీగారి పుల్లయ్య పరిస్థితిని గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఈ నెల నుండి పెన్షన్ అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు అయ్యేంత వరకు పెన్షన్ అందచేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ప్రతీ నెల పెన్షన్ నగదును అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తోట శేషగిరి, వలసాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, యక్కంటి వెంకట సుబ్బయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భ ంగా పెద్దారవీడు మండలం కుంటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గిరిజనులకు బెడ్ షీట్లు మరియు కేక్ కట్ చేసిన జనసేన పార్టీ నాయకులు పాకనాటి పృథ్వీరాజ్. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ చిన్నపాల్, మరియు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు



ఎం.సందీప్, జనసేన నాయకులు వినయ్ కుమార్, నాగార్జున, కాజా మొహిద్దీన్, ఆవుల రాజు, పాపయ్య, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గిద్దలూరు జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టిన గిద్దలూరు ఎంపిపి కడప లక్ష్మి వంశీధర్ రెడ్డి, మా



జీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, గిద్దలూరు మండల, నగర కన్వీనర్లు బత్తెం ఓబులారావు, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, శ్రీనివాసులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజలకు త్వరలోనే రైతుబజార్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దర్శి నందు కూరగాయలు పండించు రైతుల ఉపయో గార్థం గత ప్రభుత్వంలో మంజూరు కాబడి ఆగిపోయిన రైతు బజార్ నిర్మాణ పనులను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ త్వరలోనే రైతులకు రైతు బజార్లో అందుబాటులో తీసుకొచ్చి అన్నదాతలకు అండగా ఉంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి–సుబ్బారావు, ఒంగోలు అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ ఎం.వరలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, దర్శి మార్కెట్ యాడ్ సెక్రెటరీ ఫణి భూషణ్, కూటమి శ్రేణులు ఉన్నారు.

## గణనాధులకు ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలో వినాయక మండపాల వద్ద నెలకొల్పిన గణనాధులకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ కమిటీల ప్రతినిధులు, స్థానికులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక మెయిన్ బజార్ సందుగడ్డ(పులిగడ్డ) గణేష్ విగ్రహం వద్ద విగ్రహదాత సంగిశెట్టి రమణయ్య, అన్నదానం నిర్వాహకులు చలువది రంగయ్య, మన్నేపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటనారాయణ, నిత్యఅల్పాహారం దాత ఎద్దుశ్రీను కుమార్తె హైమావతి, స్థానికులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సిఎస్ పురం పట్టణం సహా పరిసర గ్రామాల ప్రజలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి బొజ్జయ్యలను పలువురు నాయకులు సందర్శించి పూజలు చేశారు.



## ఘనంగా ఉపముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర హాస్టల్ నందు జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. బిసి హాస్టల్ నందు వార్డెన్ మాకం కాశయ్య సమక్షంలో కళాశాల విద్యార్థులకు పరీక్ష అట్టలను అందించారు. తదనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు పేరూరి రమేష్ , షేక్ కాశింవలి (సోను), బి.కొండల్ ప్రజాపతి, డి.కాశిం, నిశనం పాపయ్య, దుమ్మని చందు, యమ్మని శివకృష్ణ పాల్గొన్నారు.

## మండలంలో విఘ్నేశ్వర విగ్రహాల నిమజ్జనం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గత 7రోజులుగా భక్తుల చే పూజలందుకున్న వినాయక విగ్రహాలను మంగళవారం పలు గ్రామాలలోని భక్తులు స్వామివారి విగ్రహాలను నిమజ్జనం గావించారు. మధ్యాహ్నం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై ప్రతిష్ఠించి మేళ తాళాలతో డిజె సౌండ్లతో,టపాసులు పేలుస్తూ,కర్రసాము చేస్తూ,రంగులు జల్లుకుంటూ స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు.అనంతరం మెయిన్ బస్టాండ్ దగ్గరలోనున్న వెల్లటూరు ఛానల్ లో స్వామివార్ల ప్రతిమలను నిమజ్జనం గావించారు.అద్దేపల్లి గిలకల బావి వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో పూజలు గైకొన్న విగ్నేశ్వరుని విగ్రహాన్ని అద్దేపల్లి,భట్టిప్రోలు గ్రామాలలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం గావించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు యువత,చిన్నారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యం: గొట్టిపాటి లక్ష్మి






దర్శి, మేజర్‌న్యూస్: యువత చేతుల్లోని సమాజ భవిత ఆధారపడి ఉందని, ప్రజాపాలనే కూటమిపాలనని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో పిటిఎస్ కన్వెన్షన్ నందు మంగళవారం రెండవ విడత మెగా జాబ్ మేళాను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించి ప్రసంగించారు. మంగళవారం రెండు మూడు విషయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేపట్టిన శుభదినం, ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినం, మరో నాయకుడు మన పార్టీ రథసారథిగా ఉన్న హరికృష్ణ జన్మదినం. మనం ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉంది. నిరుద్యోగ యువత కు ఓదార్పుగా ఒక ప్రయత్నాన్ని ప్రారంభించాం, గత ఏడాది సెప్టెంబర్ లో కూడా మనం మెగా జాబ్ మేళా నిర్వహించాం. దాదాపు 2000 మందికి చిన్న పెద్ద ఉద్యోగ అవకాశాలు కల్పించాం. అదే స్ఫూర్తితో తిరిగి ఈ ఏడాది కూడా రెండవసారి జాబ్ మేళాను ప్రారంభించాం. ఈ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు మున్సిపల్ చైర్మన్ నారా శెట్టి పిచ్చయ్య మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తరపున డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రమాదేవి డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి జె.రవితేజ, ప్లేస్మెంట్ సెల్ ఈ శ్రీనివాసరావు, దర్శి నియోజ కవర్గం లోని వివిధ ప్రాంతాలనుండి నిరుద్యోగ యువత, నియోజకవర్గంలోని ఐదు మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జనసేన పార్టీ మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా) అధ్యక్షతన జనసేన పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ సయ్యద్ మోసిన్ నియాజి, బీజేపీ నాయకులు, చందోలు లింగోద్భవ ఆలయ చైర్మన్ పరిమి రామకృష్ణ సాయి బాబు, టిడిపి నాయకులు మస్తాన్ బేగ్ కలసి పిట్టల వాని పాలెం లోని ప్రాథమిక వైద్యశాలలో సూపర్నెంట్ డాక్టర్ మురళీధర్ పర్యవేక్షణలో కూటమి నాయకులతో కలిసి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు వార్డులోని పేషెంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు మరియు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, మనలి చైతన్య, సలీం, ఆరిఫ్, మీరా, అహ్మద్, సయ్యద్ అన్సారీ,మెండు నాగ కిషోర్, మల్లిశెట్టి శ్రీనివాసరావు, ఈమధబాత్తుని సుధాకర్ నాయుడు,జిడుగు రాజేష్, చల్లపల్లి ఏసోబు, శీలం కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించిన గాదె యువసేన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని వైయస్సార్ ఐలాండ్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, ఎంపీడీవో కార్యాలయం, జి ఎన్ పాలెం, పరిశవారిపాలెం,డేగల వారిపాలెం గ్రామాలలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు మండల వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు బాలింతలకు, రోగులకు పండ్లు పంపిణీ చేసి వైయస్సార్ అందించిన సువర్ణ పాలనను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్, డేగల రవి రెడ్డి, అలవల అశోక్ రెడ్డి, దోమ శ్రీనివాసు రెడ్డి, పులుగు సుబ్బారెడ్డి, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, అభిరామ్ రెడ్డి,గోవతోటి అజయ్,పరిశుద్ధ రావు, పులుగు గోపిరెడ్డి,పులి నాగేశ్వరరావు, కుంచల రాజశేఖర్ రెడ్డి పేరం వెంకటేశ్వర్ల రెడ్డి, గాదె యువసేన పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దివంగత మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం సిఎస్‌పురంలోని మండల వైసిపి కార్యాలయంలో అదేవిధంగా మండలంలోని కోవిలంపాడు, ఉప్పలపాడు,అయ్యాలూరివారిపల్లె గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మండల వైసిపి కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు బి.వెంకటయ్య, మన్నేపల్లిపెద్దన్న, బి.తిరుపతిరెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, బోయిన లక్ష్మయ్య, సంగిశెట్టి వాసు, యం.ఆటేలయ్య, పెరుగు సురేష్, సంగిశెట్టి మధు, పద్మనాభం, పులి రామిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోవిలంపాడు గ్రామంలో స్థానిక వైయస్ఆర్ విగ్రహానికి వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి, గోనుచంద్రశేఖరరెడ్డి,నాయకులు పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూల మాలవేసి నివాళులర్పించారు. వైయస్ రాజశేఖ రరెడ్డి ఆయన అడుగుజాడల్లో నడిచి మాజీము ఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రప్రజ లకు అనేక పథకాలు అమలుచేసి ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు. ఉప్పలపాడు, అయ్యాలూరి వారిపల్లె గ్రామాల్లో స్థానిక వైసిపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోమండల వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నూతన పెన్షన్లు పంపిణీ

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు పంచాయతీ కార్యాలయంలో శివాపురం గ్రామంకు చెందిన మెట్టు జయమ్మ, నందిరెడ్డి వెంకట లక్ష్మమ్మలకు కొత్తగా మంజూరు అయిన వితంతు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు సర్పంచ్ మెట్టు లక్ష్మి శ్రీనివాస రెడ్డి, ఎంపీటీసీ దండా వెంకటరమణమ్మ వెంకటేశ్వర రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆనెకాళ్ళ దుర్గ శ్రీనివాస రెడ్డి, గ్రామ కార్యదర్శి సంధ్య, విఆర్వో విజయ భాస్కర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పెద్దారవీడు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్ణారెడ్డి, జడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పం చ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను చిన్నగంజాం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన సైనికులు, సోపిరాల గ్రామ పెద్దలు అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సందు శ్రీనివాసరావు, తుమ్మలపండి సీతయ్య, తుమ్మలపెంట ఆదినారాయణ, నరహరి శ్రీనివాసరావు,మోటుమర్రి రామ సుబ్బారావు, తుమ్మలపెంట జైరావు, బొప్పన శ్రీనివాసరావు, శిఖరం సూరి, చెరుకూరు లక్షణ, పర్వత రెడ్డి పద్మనాభయ్య, నోవా శీను, ఎల్.గోపి, తుమ్మలపెంట సతీష్, బొప్పన సాయి తదితరులు పాల్గొన్నారు.






## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఒంగోలు నగరంలోని 16వ డివిజన్ బాలాజీ నగర్ నందు ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ 1వ లైన్, 2వ లైన్ నందు ఏర్పాటు చేసిన వినాయకుడ్నీ దర్శించుకున్నారు. 24వ డివిజన్ పోకలవారి వీధి నందు, 35వ డివిజన్ గాయత్రి మందిరం నందు ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం దామచర్లకు విగ్రహ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపట్నం వికాస్‌స్కూల్ విద్యార్థికి గోల్డ్ మెడల్




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని వికాస్ పబ్లిక్ స్కూల్ నందు ఆరో తరగతి చదువుతున్న యశ్వంత్‌కు కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ బాబురావు తెలియజేశారు. వివరాల్లోకెళ్తే కె పల్లిపాలెం గ్రామానికి చెందిన యశ్వంత్ గత నెల 31వ తేదీన బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియా కరాటే పోటీల్లో 45 కేజీల విభాగంలో యశ్వంత్ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఆటా – పాటలు లలో ప్రతిభ కనబరచాలని తెలియజేశారు . ఈ విద్యార్థికి గోల్డ్ మెడల్ రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జాతీయస్థాయిలో కూడా గోల్డ్ మెడల్ సాధించి ఊరికి స్కూలుకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని దానికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని విద్యార్థిని అభినందించడం జరిగింది. కరాటే మాస్టర్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: 15వ డివిజన్ అధ్యక్షులు వీసం బాలకృష్ణ ఆధ్వర్యంలో రామ్ నగర్ 10వ లైన్ బిలాల్ హోటల్ దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, ఒంగోలు ఇన్చార్జి చుండూరి రవిబాబు, నగర పార్టీ అధ్యక్షులు కటారి శంకర్, రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణారెడ్డి, బొట్ల రామారావు, వెంకటేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, నగర ప్రచార కమిటీ అధ్యక్షులు పిగిలి శ్రీనివాసరావు, ఆనం శ్రీనివాసులు రెడ్డి, అన్నపురెడ్డి వాసుదేవ రెడ్డి, గద్దె చైతన్య, జిలాని భాష, మొద్దు ప్రతాప్, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రధాన భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తూ హెలికాప్టర్ ప్రమాదంలో అమరుడైన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఒంగోలు చర్చ్ సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, పోలీసు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాల్మన్ కేరీ వెస్లీ పోలీసుశాఖ గౌరవాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. సమాజ రక్షణ కోసము తన సమయం, జీవితాన్ని త్యాగం చేయడంతోపాటు ప్రాణాలను సైతం అర్పించడం ఆయన విధిపట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి అమరుడైన ఆయనను పోలీసులు స్ఫూర్తిగా తీసుకుని, తమ తమ విధులకు పునరంకితమవాలని పిలుపునిచ్చారు. సాల్మన్ కేరీ కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.




**అద్దంకి కమల వెస్లీ భౌతికఖాయానికి నివాళి**

అనంతరం, అమరుడైన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ తల్లి అద్దంకి కమల వెస్లీ (94) మంగళవారం ఉదయం మృతిచెందారు. ఆమె భౌతికఖాయాన్ని ఒంగోలు మిరియాలపాలెంలో ఉన్న స్వగృహంలో ఉంచగా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించి, సంతాపం తెలియజేశారు. కుమారుడు వర్ధంతి రోజు తల్లి కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామరెడ్డి, సురేష్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్ : ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక విశ్వనాథపురం లోని భవిత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోర్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ ను జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున,మదర్ వలిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిత పాఠశాలలోని విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తాము పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఇచ్చిన సేవాస్ఫూర్తితో కొత్తపేట జనసేన యూత్, వీర మహిళ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు, ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు అధ్యక్షుడు మాట్లాడుతూ మా సేనా నాయకుని పుట్టినరోజు రక్తదానం ఉచిత దంత వైద్య సేవా కార్యక్రమాలు చేయడం పార్టీ కార్యకర్తలకు సంతృప్తి నిచ్చిందని అన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా త్రిశూల వ్యూహాన్ని అమలు చేస్తామని వాడవాడలా జనసేన పార్టీ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతాని కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, సోమిశెట్టి కిరణ్, బాలు, కదలి లక్ష్మణ్, తన్నీరు ప్రసాద్, గుంటముక్కల నాగేశ్వరరావు, చుండూరు రామకృష్ణ, పాలవలస శ్రీనివాస్, ఏరిచర్ల అశోక్ కుమార్, తోటరాజ్ కుమార్, చీరాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనంలో గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న డాఎం గొట్టిపాటి లక్ష్మీ – లలిత్ సాగర్ గార్ల దంపతుల దర్శి పట్టణం, పొదిలి రోడ్డులోని కాకతీయ కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గణేష్ ఉత్సవాలను ముగించుకుని అంగరంగ వైభవంగా బయలు దేరిన గణనాథుడి ఊరేగింపు వేడుకలకు హాజరైన దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నల్ల పొగాకు, తెల్ల పొగాకు నర్సరీలో పంటలు వద్దు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతు సేవా కేంద్రంలో సహాయకులు నర్సరీలో నల్ల, తెల్ల పొగాకు పంట పండించకూడదని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ తెలిపారు. మంగళవారం పంగులూరి వారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పొగాకు నర్సరీలో నల్ల తెల్ల పొగాకులు పండించుకుని విషయంపై రైతులకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అవగాహన కల్పించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అన్ని పొగాకు నర్సరీలో డేటా కరెక్ట్ చేసి అందుబాటులో సర్వే రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ప్రతి పంచాయితీ పరిధిలో నిర్వహించారు. మండల కేంద్రంలో బ్రహ్మం గారి గుడి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపి మండల పార్టీ అధ్యక్షుడు టీవీ సుబ్బా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూధన రెడ్డి, మాజీ సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బా రెడ్డి, మాజీ ఎంపీపీ గోళ్ల పాటి మోషే, మాజీ జెడ్పీటీసీ ఎల్ జి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచిల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్ర సేనా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పులి ప్రసాద్ రెడ్డి, కుమ్మిత జయరామి రెడ్డి, సర్పంచి కోట శివలక్ష్మి వెంకట రామి రెడ్డి, కోట క్రిష్ణా రెడ్డి, ఎంపీటీసీ యామర్తి ప్రభుదాన్, కొండా రెడ్డి, గుంటి గంగ దేవస్థానం మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాస రావు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూనూరి దేవదానం, గోపు శ్రీనివాసరెడ్డి, వై.మధు, గూడ గోపాల్ రెడ్డి, భీమని సుబ్బారావు పాల్గొన్నారు.

## పంట నమోదుపై రైతులకు అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్ం మండలంలోని ఉమామహేశ్వరపురం నాయుడుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.తిరుమల రావు మాట్లాడుతూ ఈ పంట నమోదు వల్ల కలిగే ఉపయోగాలు గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా రైతులందరూ వేసిన ప్రతి పంటను పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని కోరారు. ఈ పంట నమోదు వలన అనేక లాభాలు ఉన్నాయని పంట బీమా,పంట నష్టపరిహారం అదే విధంగా అన్ని పథకాలు వర్తిస్తాయన్నారు. అదేవిధంగా రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా వ్యవసాయ పథకాలన్నీ రైతులకు అందుతాయి అన్నారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత విఆర్వోని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆఫ్రిన్, శ్రీదేవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో సిఐ ఆకస్మిక తనిఖీ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎరువులు దుకాణాలను సీఐ రామారావు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వల నేపథ్యంలో సిఐ వై.రామారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ ఆయా షాపులలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాలలో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ రామారావు వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తీర్ణం ఆధారంగా గానే ఎరువుల కేటాయింపు



దర్శి, మేజర్‌న్యూస్: పంటల నమోదులో ఉండే విస్తీర్ణం ఆధారంగానే ఎరువులు కేటాయించనున్నట్లు ఏడీఏ బాలాజీ నాయక్ తెలిపారు. చవటపాలెం పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాధ మాట్లాడుతూ రైతులు తమ సాగు చేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాలని కోరారు అన్నదాత సుఖీభవ గానీ పీఎం కిసాన్ గాని అర్హత ఉండి నగదు జమ కాకపోతే ఎంపీ సీఐ మ్యాపింగ్ చేసుకోవాలని కోరారు నానో ఏరియా నానోడిఏపి వాడకం గురించి రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ షేక్ సత్తార్ , గ్రామ రైతు నాగండ్ల సుబ్బారావు, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్ర దాన పక్షోత్సవాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: నేత్రదాన పక్షోత్సవాలు విజయవంతం చెయ్యాలని తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో మంగళవారం పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మనషి మృతి చెందిన ఆరు గంటల లోపు నేత్రాలను దానం చేయవచ్చని చెప్పారు. మన దానం మరోకరికి చూపును ప్రసాదిస్తుందని చెప్పారు. వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, అప్తాలమిస్ట్ ఉమ, హెచ్ఐఓ కె.చంద్రశేఖర్, పీహెచ్ ఎన్ఎంవీ రమణ, హెచ్వీ సుశీల, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెళకువలతో దూడలను సంరక్షించుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశుపోషకులు దూడలు పుట్టిన తొలి నాలలో సరైన మెళకువలు అనుసరిస్తూ వాటిని సంరక్షించుకోవడం ద్వారా మరణాల శాతం తగ్గి రేపటి పాడిపశులుగా తయారవుతాయని పశు వైద్య అధికారిని జే.శ్రావణి పేర్కొన్నారు. దూడ జన్మించిన రెండు గంటల లోపే గేద నుండి లభించే జున్నుపాలు తాగించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందిస్తుందని పశువైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి, సింగరాయకొండ బిటిఎమ్ షేక్ షరుద్దీన్ పాల్గొన్నారు.




## డిసిసిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: అపర భగీరథుడు, జల యజ్ఞం ప్రదాత, సంక్షేమ, అభివృద్ధి ప్రదాత రాహుల్ గాంధీ ప్రధాని కావాలని తన చివరి శ్వాస వరకు పరితపించిన స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కు కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై.యస్. చిత్రపటనికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు అలాగే చర్చి సెంటర్లోని వైయస్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు విరిగినేని వెంకట నరసయ్య, షేక్ రవోఫ్, జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రు గుంట సుబ్బారావు, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరాల శీను, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా సంస్థాగత ఎన్నికల కంట్రోల్ బోర్డ్ సభ్యులు కందుల కృష్ణ బాబు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

## ఘనంగా దివంగత మాజీ సీఎం వైఎస్ వర్ధంతి



పొదిలి, మేజర్‌న్యూస్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మండలంలో మంగళవారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కాపురం అడ్డరోడ్డులో వైసిపి రాష్ట్ర అంగన్వాడి సెల్ కార్యదర్శి ఉడుముల వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే స్థానిక విశ్వనాధపురం సెంటర్లో మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, మాజీ శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాష, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, మాజీ సర్పంచ్ పులి గొర్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దోర్నాల చిన్న నారాయణరెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, మల్లెల యోబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున యాదవ్, మదర్ వలి ఆధ్వర్యంలో స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పవన్ కళ్యాణ్ భారీ జన్మదిన కేకు కట్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి,అభిమానులు పంచిపెట్టారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.



## డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండలంలోని తూర్పుగ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి నేతలు మాట్లాడుతూ కృష్ణార్జునుల వలె సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని కొనియాడారు. రాబోయే 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని పవన్ కళ్యాణ్ జోస్యం చెప్పారని, అది తప్పక నెరవేరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి రామలక్ష్మయ్య సొసైటీ అధ్యక్షుడు వి.సుబ్బయ్య, తోట కృష్ణ, ఆవుల వెంకటరమణ, షేక్ మీరా మోహిద్దీన్, చాట్ల దానీ. జాన్ సామ్యేల్. గువ్వల శ్రీనివాసరెడ్డి. జాస్తి గిరి కృష్ణ, గూడ పుల్లా రెడ్డి, షేక్ హుస్సేన్, కనిగంటి వెంకటేశ్వర్లు, జల్లిపల్లితోట అయ్యప్ప, నారిసెట్టి సత్తి, తదితర కూటమి నేతలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులో ఎస్ఐ ఆకస్మిక తనిఖీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని బాలాజీ ఎరువుల షాపును కొత్తపట్నం ఎస్సై వి. సుధాకర్ ఆకస్మకంగా మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, అమ్మకాలు, గోడౌన్‌లో ఉన్న ఎరువుల నిల్వలను నిశితంగా పరిశీలించారు. షాపు లైసెన్సు మరియు వివిధ కంపెనీల ఓ ఫారాలను పరిశీలించారు. అందులో అమోనియం సల్ఫేట్ ఎరువును సరఫరా చేసిన శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ఓ ఫారం కాలం కాలం గడువు పూర్తయిందని తెలిపారు. వారికి చెందిన ఎరువు ఏ/3 18 సంచులు నిల్వ ఉండని ఉన్న 18 బస్తాల ఎరువును అమ్మకాలు నిలిపివేయాలని తదుపరి ఆదేశాల మండల వ్యవసాయ అధికారి ఇచ్చేవరకు అమ్మకాలు జరపకూడదని ఆయన తెలియజేశారు. 18బస్తాల విలువ రూ.14760లు ఉందని తెలిపారు. ఆయన వెంట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి.కిషోర్‌బాబు ఉన్నారు.

## ఘనంగా పవనకళ్యాణ్ జన్మదిన వేడుకలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రం లోని ముక్తేశ్వరం పంచాయతీ రామాంజనేయ పురం గ్రామంలో జనసేన నాయకులు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్‌ను టిడిపి క్లస్టర్ కమతం మంగారావు కట్ చేశారు. ఈ సందర్భంగా మంగారావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవనకళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ కలయికతో ఐదున్నర కోట్ల ఆంధ్రుల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు.

# పేదల గుండె చప్పుడు వైఎస్ఆర్



కొండపి, మేజర్‌న్యూస్: స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం కొండేపి నియోజకవర్గంలో టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెంలో టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శశి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ వైయస్సార్ చేపట్టిన ఆరోగ్యశ్రీ రైతులకు రుణమాఫీ తాగునీటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైయస్సార్ అని కొనియాడారు. వైయస్సార్ తనయుడు జగన్మోహన్ రెడ్డి బిజెపికి అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని ఇది వైయస్సార్ ఆశయాలకు పూర్తిగా విరుద్ధమని వైయస్సార్ ఆశయాలు నెరవేరాలంటే షర్మిలమ్మ తోనే సాధ్యమని శ్రీపతి ప్రకాశం తెలియజేశారు. కొండేపి కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీపతి సతీష్ మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాలను సాధించడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అకుంఠిత దీక్షతో ఉన్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ పాలేటి మహేష్, టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శశి కుమార్, టంగుటూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.పోలయ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ నావూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ మహానేత వైయస్ఆర్: దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి ప్రజల అభిమానాన్ని పొందిన జనహృదయ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నాయకులు అన్నారు. మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను హైదరాబాద్ నగరంలో మదాపూర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం పలువురు మాట్లాడుతూ వైయస్ఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి కృషిచేసి చరిత్రలో నిలిచేలా సంక్షేమ పథకాలు అమలు చేశారని ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ తదితర పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు వైయస్ఆర్ వారసుడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తండ్రికిమించిన తనయుడుగా సంక్షేమపాలన అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి, గెనువుల లక్ష్మీనారాయణరెడ్డి, జి.రంగారెడ్డి, వి.వెంకటరెడ్డి, జయరాంరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. నేషనల్ సెక్యూరిటీ డేటా బేస్ కి చెందిన ఎక్స్ పర్ట్స్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ కె. ప్రదీప్, బాపట్ల జిల్లా సైబర్ క్రైమ్ చీఫ్ కౌన్సిలర్ విద్యార్థులకు ఏపీకే ఫైల్స్, ఓటీపీ పుల్లింగ్, బెట్టింగ్ యాప్స్ మోసాల గురించి వివరించారు. వాట్సాప్, ఇన్ స్టా, ఫేస్ బుక్, మన బ్యాంకు ఖాతాలు, ఆధార్ డేటా తదితర ముఖ్యమైన డేటా చోరికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయనమని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి అన్నారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, సీఎస్ ఈహెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకు ఎరువులను విక్రయించాలి

### ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎరువుల దుకాణాల్లో అధికారులు చీమకుర్తి సిఐ సుబ్బారావు, మండల వ్యవసాయధి కారి డి. వి.భాస్కర్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో యూరియా నిల్వలను తనిఖీలు చేశారు.ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్నా ప్రతి డీలర్ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకు ఎరువులను విక్రయించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి

దొనకొండ, మేజర్‌న్యూస్: డాక్టర్ వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు విద్యా వైద్య రంగాలలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరిగోర్ల ఉషా మురళి, కాలూరి అజయ్ రమణ, ఇండ్ల శ్రీనివాసులు, జొన్నకూటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు దుప్పట్లు, బ్రెడ్‌లు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు దోర్నాల జనసేన కన్వీనర్ మురళి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు దుప్పట్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ హారిక, నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, వల్లభనేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, వేమ దాసయ్య, గుర్రాల ప్రసాదు, జంగిలి పిచ్చయ్య, ఎలకపాటి చెంచయ్య, తంగిరాల చెన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### – సంయుక్త కిసాన్ మోర్చా ధర్నా, డీఆర్వోకి వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2025 ఆగస్టు 19 న పత్తి దిగుమతిపై 11 శాతం దిగుమతి పన్ను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, జజ్జర జయంతిబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను క్రమబద్ధంగా ద్రోహం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడారు. ధర్నా అనంతరం డిఆర్ఓ ఓబులేసుని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండగుంట సుబ్బారావు, అభ్యుదయ కవి పిన్నిక శ్రీను, సుబ్బారావు, ఎన్ జార్జ్, పిడిఎస్యు రాజశేఖర్, ఓపిడిఆర్ నాయకులు ప్రసాద్, కోపర్తి నరసింహారావు, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.